కీ॥శే॥ ఖండవెల్లి డేవిడ్ రాజ్ గారు
విశ్వంవాయిస్ మేనేజింగ్ డైరెక్టర్

విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

రిపోర్టర్స్ కావలెను
విశ్వంవాయిస్

అవినీతి అక్రమాలను ప్రశ్నిద్దాం అన్యాయాలపై పోరాడుదాం

అవినీతిపై అక్షర సమరం అనే నినాదంతో విశ్వం వాయిస్ పత్రిక రంగంలో యువతను ఆకర్షించే విధంగా కొత్త హంగులతో సరి కొత్త ఆలోచనలతో అనుక్షణం ప్రజల కోసం ప్రజా సమస్యలపై పోరాడుతున్న పత్రిక 'విశ్వం వాయిస్ తెలుగు దినపత్రిక' నందు పనిచేయుటకు యంగ్ డైనమిక్ యువతి, యువకులు విలేకరులుగా పనిచేయుటకు కావలెను.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత ఏడు సంవత్సరాల నుండి 8 కలర్ పేజీలతో మరి ఒక్క ముందుకు అడుగు వేసి 12 పేజీలతో సరికొత్త డిజైన్ రూపంలో విశ్వం వాయిస్ తెలుగు దినపత్రిక మీ ముందుకు వచ్చింది

- ఇది వరకే ఇతర మీడియా లో చేసిన వారికి ప్రాధాన్యత
- వత్తిడి, టార్గెట్ లు ఏమి వుండవు
- ప్రెస్ గుర్తింపు కార్డు ఇవ్వబడును
- కంపెనీ షరతులు వర్తిస్తాయి

ఆసక్తి గల అభ్యర్థులు క్రింది ఇవ్వబడిన లింక్ లో డిటేల్స్ ఫిల్ చేయండి.Register Here: https://viswamvoice.com/registration/

9246033999,7579339999 CALL NOW

వివరాలకు : కే.సునీల్ జాన్ కుమార్.

విశ్వం వాయిస్ మీడియా నెట్ వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ,ఎడిటర్

9246033999.7579339999..

PRESS
ISSUING AUTHORITY
K. SUNILJOHNKUMAR
ID No :
E-mail :
Phone :
Join :
Expire :
Blood Group:

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 39 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 16 అక్టోబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-

భారత్‌పై
కెనడా ఆంక్షలు

కెనడా : అయినదానికి కానిదానికి భారత్‌పై కయ్యం పెట్టుకుంటున్న కెనడా.. మరో చర్య తీసుకునే ఆలోచనలో ఉందా..? ఇప్పటికే దౌత్య సంబంధాలు ఎన్నడూ లేని స్థాయిలో తీవ్రంగా దిగజారగా.. ఇకపై వ్యాపార సంబంధాలూ పతనం కానున్నాయా..? ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ ను వెనకేసుకు వస్తూ.. భారత్ వంటి బలమైన దేశంతో స్నేహం చెడగొట్టుకుంటుందా? అనే ప్రశ్నలు వస్తున్నాయి. వీటికి సమాధానాలు కూడా ఔననే అనిపిస్తోంది. 1998లో ప్రోఖ్రాన్ లో అణు పరీక్షల అనంతరం అప్పటి వాజ్ పేయీ ప్రభుత్వంపై అమెరికా కన్నెర్ర చేసింది. సాఫ్ట్ వేర్ రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదగని ఆ

మిగతా 2లో..

రేవంత్ రాజకీయం

హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అధికారిక కాంగ్రెస్ పార్టీ వ్యవహారం పెద్ద చర్చకు దారితీసింది. ఏ రాష్ట్రంలో అయినా అధికారంలోకి వచ్చిన పార్టీలోకి చేరికలు సాధారణం. అందులో భాగంగానే మొన్నటివరకు బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే.. వారికి తాము అధికారికంగా కాంగ్రెస్ కండువా కప్పలేదని ఆ పార్టీ నేతలు వాదిస్తుండగా.. వారంతా కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ వివాదం ఎలా ఉన్నప్పటికీ ఇప్పుడు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి వ్యవహారం మాత్రం అటు రాజకీయ వర్గాల్లో ఇటు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీసింది. గుర్తుపట్టలేనంతగా...? శేరిలింగంపల్లి సెగ్మెంట్ నుంచి బీఆర్ఎస్ బీ ఫామ్ పై అరికెపూడి గాంధీ గెలుపొందారు. ఆ తరువాత ఆయనకు ముఖ్యమంత్రి

మిగతా 2లో..

పోరా బాబూ పో..

జగన్ మారని తీరు ?

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : వైసీపీలో ఏమి జరుగుతోంది. అసలు వైసీపీ తీరు ఎలా సాగుతోంది ఇది పార్టీలో ఉన్న వారిలో అంతర్మధనం సాగుతోంది. ఒక రాజకీయ పార్టీ అన్నాక జనాలూ ఆదరించాలి. పార్టీ జనాలూ విశ్వాసం ప్రకటించాలి. పైగా పార్టీకి గ్లామర్ తో పాటు గ్రామర్ కూడా ఉండాలి. వైసీపీ తీరు చూస్తే ఏకశిలా సదృశ్యంగానే ఉంటూ వస్తోంది. తొలి రోజులలో అది బాగానే ఉన్న రాను రానూ అదే ఇబ్బందిగా మారుతోంది. సాధారణంగా ప్రాంతీయ పార్టీలు అన్నీ అధినాయకత్వాన్నే అల్లుకుని ఉంటాయి. కానీ ఆ అల్లుకున్న తీగలు కూడా బలంగా ఉండాలి. అవి బలహీన పడితే ఎంతటి ఫేస్ వాల్యూ ఉన్న వారికైనా కష్టసాధ్యం అవుతుంది అని చరిత్ర నిరూపించింది. వైసీపీలో సర్వం సహా జగనే. ఈ విషయంలో రెండవ మాటకు తావు లేవు. అందులో ఎలాంటి వివాదమూ లేదు. జగన్ అనే ప్రజాకర్షణ కలిగిన నాయకుడి చుట్టూనే పార్టీ తిరుగుతోంది. ఆయన గ్లామరే పార్టీకి ఊపిరి. అయితే అదే

మిగతా 2లో..

ఎగ్జిట్ పోల్స్‌ను తప్పుబట్టిన ఈసీ

నచ్చని ఫలితాలొస్తే ఈవీఎంలపై విమర్శలా..?

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : తాజాగా హర్యానా, జమ్మూ-కాశ్మీర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఈవీఎంల పనితీరుతో పాటు ఎగ్జిట్ పోల్స్ పైనా విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా హర్యానాలో పలుచోట్ల ఈవీఎంలు ట్యాంపర్ అయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా.. రెండు రాష్ట్రాలపై ఇచ్చిన పలు ఎగ్జిట్ పోల్స్ విఫలమయ్యాయి. దీంతో ఈ రెండు

మిగతా 2లో..

పాక్‌కు చేరిన కేంద్రమంత్రి జైశంకర్

23వ ఎస్‌సీఓ అత్యున్నత సమావేశం

ఇస్లామాబాద్ : ప్రతిష్ఠాత్మక షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ అత్యున్నత భేటీని ఈ ఏడాది పాకిస్తాన్ నిర్వహిస్తోంది. దీనికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాజధాని ఇస్లామాబాద్ వేదికగా బుధవారం ఈ సమ్మిట్‌కు ఆరంభం కాబోతోంది. ఇది 23వ ఎస్‌సీఓ అత్యున్నత సమావేశం. ఇందులో సభ్యత్వం ఉన్న దేశాల అధ్యక్షులు, ప్రధాన మంత్రులు లేదా విదేశాంగ శాఖ మంత్రులు ఈ

మిగతా 2లో..

మత్తెక్కించిన మద్యం టెండర్లు

తెలుగుదేశం లిక్కర్ పాలసీ కాదు కానీ మధ్యలో వైసీపీ నేతలు బాగుపడ్డారని అంటున్నారు. ఓపెన్ గా ఆన్ లైన్ లో దరఖాస్తులు తీసుకున్నారు. అదే విధంగా లాటరీ సిస్టం ద్వారా పక్కా పారదర్శకతతో మద్యం దుకాణాలను కేటాయించే కార్యక్రమం చేపట్టారు. దాంతో దరఖాస్తు చేసుకున్న వైసీపీ వారికి కూడా ఇతోధికంగా మద్యం దుకాణాలు దక్కినట్లు అయింది. శ్రీకాకుళం నుంచి అనంతపురం దాకా చూస్తే వైసీపీ వారికి కూడా మద్యం దుకాణాలు వీలైనన్ని దక్కడంతో ఫ్యాన్ పార్టీ నేతలు ఖుషీ అవుతున్నారు. దరఖాస్తుల విషయంలో టీడీపీ కూటమి నేతలు దందా చేసినట్లుగా వార్తలు వచ్చాయి కానీ లాటరీ విధానంలో మద్యం దుకాణాల కేటాయింపులో మాత్రం అధికార పార్టీ ఎక్కడ తలదూర్చలేదు. ఆ విధంగా చేయవద్దని ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు కచ్చితంగా రావడంతో టీడీపీ కూటమిలో మంత్రుల స్థాయి నుంచి ఎమ్మెల్యేల వరకూ అంతా గమ్మున ఉండిపోయారు. దాంతో కొన్ని చోట్ల తమ వారికి మద్యం దుకాణాలు దక్కించుకోలేక పోయారు కూడా. అదే సమయంలో వైసీపీని చెందిన వారికి కూడా దుకాణాలు దక్కడంతో టీడీపీ లిక్కర్ పాలసీ భేష్ అని ఫ్యాన్ పార్టీ నేతలు బాహాటంగానే అంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న 158 మద్యం దుకాణాలలో టీడీపీతో సమానంగా వైసీపీ వారు కూడా మద్యం దుకాణాలు సొంతం చేసుకోవడం విశేషం. అదే విధంగా చూస్తే కనుక బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం పరిధిలో ఉన్న 20 మద్యం దుకాణాలలో తొమ్మిది వైసీపీ వైసీపీ నేతలకు దక్కాయి. అంటే సగానికి సగం అన్న మాట. ఇదే పరిస్థితి అనేక జిల్లాలలో ఉంది. దాంతో వైసీపీ నేతలలో ఒకరకమైన సంతోషం వెల్లి విరుస్తోంది.

ఆంధ్ర లిక్కర్ వ్యాపారంలోకి తెలంగాణ వాసులు

లిక్కర్ షాపుల్లో ఎస్పీవై రెడ్డి కుమార్తె హవా

ఏపీ లిక్కర్ లాటరీలో ఢిల్లీ వ్యాపారి

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : తమకు ఒక ఉపాధి దొరికిందని వారు భావిస్తున్నారు. వైసీపీ హయాం కంటే ముందు కూడా మద్యం వ్యాపారం చేసిన వైసీపీ నేతలకు ఫ్యాన్ పార్టీ అధికారంలోకి వస్తూనే పాలసీని మార్చడంతో పాటు ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించడం అది కూడా తాము ఎంచుకున్న కొంతమంది పెద్దల చేతిలో పెట్టడంతో వివిధ జిల్లాలలో వైసీపీ నేతలు అయిదేళ్ల పాటు మద్యం బిజినెస్ వైపే చూడలేదు. వారికి ఆ ఆశలు కూడా లేకుండా పోయాయి. తమ ప్రభుత్వం వచ్చింది కదా మంచిగా మరింత జోరుగా బిజినెస్ చేసుకోవచ్చు అని ఆశించిన వారు కాస్తా అయిదేళ్ల

మిగతా 2లో..

జమిలిపై బాబుకు మోడీ అభయం ?



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఎవరికైనా అధికారమే పరమావధి. అలాంటిది ఉన్న అధికారం కత్తిరించుకుని పోతుందంటే బాధ అంతులేనిది గా ఉంటుంది. ఒక్క రోజు రాజు అయినా అది గొప్ప జాతకమే అని అంతా అంటారు. అలాంటిది ఒక్క రోజు కాదు ఏకంగా రెండేళ్ల అధికారానికి కోత వేసేలా కేంద్రం జమిలి ఎన్నికల అజెండాతో ముందుకు వస్తోంది. కేంద్రంలోని ప్రభుత్వానికి జమిలి ఎన్నికల వెనక ఉన్న ఆలోచనలు వేరు. వ్యూహాలు కూడా వేరు. అరకొర మెజారిటీతో కేంద్రంలో బీజేపీ ఉంది. పూర్తి స్థాయి అధికారం గత రెండు టెర్ములు చలాయించిన బీజేపీ పెద్దలకు ఈ పరిణామం అసలు మింగుడుపడటం లేదు. ఊతకర్రల మీద ఆధారపడి ఎంతకాలం ఈ సర్కార్ బండిని నెట్టడం అని కూడా అనుకుంటున్నారు. దాంతో పాటు మరోసారి అధికారంలోకి రావాలి

మిగతా 2లో..

కుండ బద్దలుకొట్టేసిన
పిఠాపురం వర్మ ?

పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ : పిఠాపురం పవన్ పరం. అది జనసేన విజయానికి పర్యాయ పదం. ఇలా గాజు గ్లాస్ పార్టీ చాలానే పిఠాపురం గురించి చెప్పుకుంటూ మురిసిపోతూ ఉండవచ్చు. ఆ

మిగతా 2లో..

లడ్డూ సమస్యతో పవన్‌కు ఇబ్బందులు

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఫలానా కారణం అని చెప్పలేం కానీ.. కొందరికి కొన్ని అంశాలు అస్సలు వర్కువుట్ కావు. వారెంతగా ప్రయత్నించినా.. ఫలితం రాకపోగా ఎదురుదెబ్బలు తగిలే పరిస్థితి. ఏపీ ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న పవన్ కల్యాణ్ కు సైతం ఇలాంటిదే వర్తిస్తుంది. ఆయన నోటి నుంచి వచ్చే లడ్డూ మాట ఆయన ఇమేజ్ ను పెంచే కన్నా.. డ్యామేజ్ చేయటమే ఎక్కువగా కనిపిస్తుంది. నిజానికి పవన్ నోటి నుంచి వచ్చే లడ్డూ మాట రాజకీయంగా పెను దుమారానికి కారణమవుతుంది. మొదట్లో బ్రహ్మాండమైన ఇమేజ్ వచ్చినట్లే వచ్చి.. ఆ తర్వాత దెబ్బ తీస్తుంది. కొన్నేళ్ల క్రితం బీజేపీ అగ్రనేతల్లో ఒకరైన వెంకయ్యనాయుడ్ని

మిగతా 2లో..



4

పేరుకే ఫ్రీ ఇసుక ! ప్రజలను పీక్కు తింటున్నారు

రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

అత్యాచారాలు, దాడులకు పాల్పడే వారిపై తక్షణమే కఠిన చర్యలు

శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారం చేసిన నిందితులను 48 గంటలలో పట్టుకుని రిమాండ్ కు పంపాం

శ్రీ సత్యసాయి, బాపట్ల జిల్లాల్లో మహిళలపై జరిగిన అత్యాచార కేసులు ప్రత్యేక కోర్టు ద్వారా విచారణకు హైకోర్టుకు లేఖ

రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, అత్యాచారాలకు, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఏ మాత్రం వెనుకాడే ప్రసక్తే లేదని రాష్ట్ర హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్లో డి.జి.పి. ద్వారకా తిరుమలరావు, లా అండ్ ఆర్డర్ ఐ.జి. శ్రీకాంత్ తో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత నిస్తూ తరచుగా డి.జి.పి., పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై ఏ మాత్రం దాడులు, అత్యాచారాలు జరిగిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ సంబంధిత జిల్లాల ఎస్పీలతో నేరుగా మాట్లాడుతూ

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

ఎగ్జిట్ పోల్స్‌ను తప్పుబట్టిన ఈసీ

అంశాలపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీఈసీ రాజీవ్ కుమార్ ఇవాళ స్పందించారు. ఎగ్జిట్ పోల్స్ వైఫల్యంపై సీఈసీ రాజీవ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎగ్జిట్‌పోల్స్‌కు శాస్త్రీయత లేదని ఆయన తేల్చిచెప్పేశారు. ఎగ్జిట్‌పోల్స్ కేవలం అంచనాలు మాత్రమే అన్నారు. ఎగ్జిట్‌పోల్స్ ప్రజలను గందరగోళ పరుస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఎగ్జిట్‌పోల్స్‌లో ఎన్నికల సంఘం ప్రమేయం ఉండదన్నారు. ఎగ్జిట్‌పోల్స్ ప్రకటనలో స్వీయనియంత్రణ అవసరమని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. ఎగ్జిట్‌పోల్స్ ఆధారంగా తమపై నిందలు వేయడం అర్థరహితమన్నారు. మరోవైపు ఈవీఎంలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ విపక్ష కాంగ్రెస్ పై సీఈసీ మండిపడ్డారు. ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యమని ఆయన తెలిపారు. 6 నెలల ముందే ఈవీఎంలను పరిశీలిస్తామని, పార్టీల ఏజెంట్ల సమక్షంలోనే వాటిని ఉపయోగిస్తామని వెల్లడించారు. పోలింగ్‌కు 5రోజుల ముందే బ్యాటరీలు అమరుస్తామని, మూడెంచల భద్రత మధ్య ఈవీఎంలు ఉంటాయని సీఈసీ గుర్తుచేశారు.

పాక్‌కు చేరిన కేంద్రమంత్రి జైశంకర్

సమావేశానికి హాజరు కావడం ఆనవాయితీగా వస్తోంది. 2001లో షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ ఏర్పాటైంది. భారత్, చైనా, కజకిస్తాన్, కిర్గిజిస్తాన్, రష్యా, పాకిస్తాన్, తజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్ దేశాలకు ఇందులో సభ్యత్వం ఉంది. ఆఫ్ఘనిస్తాన్, బెలారస్, ఇరాన్, మంగోలియా.. అబ్జర్వర్ స్టేట్స్ హోదాలో కొనసాగుతున్నాయి. ఆర్మేనియా, అజర్‌బైజాన్, కాంబోడియా, నేపాల్, శ్రీలంక, టర్కీలకు డైలాగ్ పార్ట్‌నర్‌షిప్ ఉంది ఇందులో. సభ్య దేశాల మధ్య ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలనేది ఈ సమ్మిట్ ముఖ్య ఉద్దేశం. గత ఏడాది ఎస్సీఓ భేటీని భారత్ నిర్వహించింది. గోవాలో ఈ సమావేశం ఏర్పాటైంది. అప్పట్లో ఈ ఎస్సీఓ సభ్య దేశాల సమావేశానికి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారి హాజరైన విషయం తెలిసిందే. కొన్ని సంవత్సరాల విరామం తరువాత పాకిస్తాన్‌కు చెందిన ఓ అత్యున్నత స్థాయి అధికారి లేదా మంత్రి భారత్‌లో అడుగు పెట్టడం ఇదే తొలిసారి. ఇప్పుడు పాకిస్తాన్ వంతు వచ్చింది. అక్టోబర్‌లో ఎస్సీఓ సమావేశాన్ని నిర్వహించడానికి ఏర్పాటు సాగిస్తోంది. సభ్య దేశాధినేతలు, ప్రధానమంత్రులకు ఆహ్వానాలను పంపిస్తోంది. ఈ క్రమంలో భారత్‌కూ ఆహ్వానం అందింది. ఎస్సీఓ భేటీకి హాజరు కావాలంటూ అధికారికంగా ఆహ్వానపత్రాలను పంపించింది. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ ఈ భేటీకి హాజరు కానున్నారు. ఇందులో పాల్గొనడానికి ఆయన పాకిస్తాన్‌కు చేరుకున్నారు. కొద్దిసేపటి కిందటే రావల్పిండిలోని బెనజీర్ భుట్టో అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది.

కెనడా ఆంక్షలు

కాలంలోనే మన మీద ఆంక్షలు విధించింది. కానీ, దీనిని భారత్ తట్టుకుంది. మిత్ర దేశాల సహకారంతో మరింత బలోపేతం అయింది. చివరకు గతి లేక అమెరికానే భారత్ పై ఆంక్షలను ఎత్తివేసింది. అయితే, ఇప్పుడు నిజ్జర్ హత్య కేసును సాకుగా చూపి భారత్ ను అవమానిస్తున్న కెనడా ఏకంగా ఆంక్షలకు సిద్ధమవుతోందట. కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ వ్యాఖ్యలను చూస్తే ఇదే అర్థం వస్తోంది. “మేం నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం” అంటూ ఆమె రెచ్చగొట్టేలా స్పందించారు. ఒక వ్యక్తి కోసం దేశాన్నే వదులుకుంటుందా? నిజ్జర్ ఓ సామన్య వ్యక్తి. అతడి హత్య జరిగి ఏడాదిన్నర దాటింది. అలాంటి వాడి కోసం భారత్ వంటి బలమైన దేశంతో సంబంధాలు చెడగొట్టుకుంటోంది కెనడా. నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మను చేర్చడమే దీనికి నిదర్శనం. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో భారత్ సహకరించడం లేదని సాక్షాత్తు కెనడా ప్రధాని ట్రూడోనే ఆరోపించారు. దౌత్యవేత్తల వివాదంతో ఆగక.. తాజాగా గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ పేరునూ ప్రస్తావనకు తెచ్చింది. బిష్ణోయ్ గ్యాంగ్ తో కలిసి భారత ఏజెంట్లు.. తమ దేశంలోని ఖలీస్థానీలను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించింది. తాజాగా ఆ దేశ విదేశాంగ మంత్రి ఏకంగా ఆంక్షల ప్రస్తావననే తెచ్చారు. విదేశాంగ మంత్రి స్థాయి వ్యక్తే ఇలా మాట్లాడడంతో చర్చనీయాంశమైంది. దీనికితోడు కెనడాలో సిక్కుల భద్రతపై ఆ దేశ న్యూ డెమోక్రాటిక్ పార్టీ (ఎన్డీపీ) నాయకుడు జగ్మీత్ సింగ్ ఆందోళన వ్యక్తం చేస్తూనే.. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో భారత్ పై నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత దౌత్యవేత్తల బహిష్కరణనూ ఆయన సమర్థించారు. భారత్ పై దౌత్య ఆంక్షలు విధించాలని కూడా పిలుపునిచ్చారు. కెనడాలో ఆర్ఎస్ఎస్ నెట్ వర్క్ ఉందని.. దానిపై నిషేధం విధించాలన్నారు. కెనడా గడ్డపై వ్యవస్థీకృత నేరాల్లో భాగమైనవారిపై కఠిన చర్యలు ఉండాలంటూ భారత్ గురించి పరోక్షంగా తప్పుబట్టారు. విషయం ఏమంటే.. ఎన్డీపీ గతంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కు చెందిన లిబరల్ పార్టీ ఆఫ్ కెనడాకు మిత్రపక్షం.

రేవంత్ రాజకీయం

రేవంత్ రెడ్డితో ఉన్న సన్నిహిత సంబంధాలతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధం అయ్యారు. అందులో భాగంగానే సీఎంను కూడా కలిశారు. ఆ సందర్భంలో అతని మెడలో కాంగ్రెస్ కండువా వేశారని బీఆర్ఎస్ చెబుతోంది. కానీ.. అది మామూలు శాలువా లాంటిదేనని కాంగ్రెస్ వాదన. టెక్నికల్‌గా ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేనని కాంగ్రెస్ నేతలు ఇప్పటికే చెప్పారు. ఈ క్రమంలోనే గాంధీకి రేవంత్ రెడ్డి పీఏసీ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. అసెంబ్లీ స్పీకర్ అరికెపూడి గాంధీని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా ప్రకటించారు. ఇది కాస్త బీఆర్ఎస్ పార్టీకి మింగుడుపడలేదు. పీఏసీ చైర్మన్ పదవిని నిబంధనల ప్రకారం ప్రతిపక్ష పార్టీకే ఇస్తారు. కానీ.. రేవంత్ ఈ విషయంలో చాలా తెలివిగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నారనేది బీఆర్ఎస్ అంటోంది. గాంధీని తమ పార్టీలో చేర్చుకొని.. తమ ఎమ్మెల్యే అని చెబుతుండడం వింతగా ఉందంటూ వాదిస్తోంది. ఇక.. తాండూరు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి ఇటీవల చీఫ్ విప్ హోదా కల్పించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన ఆయనకు ఆ పదవిని కట్టబెట్టడంపై గులాబీ నేతలు ప్రశ్నించారు. తమ పార్టీకి చెందిన నేతకు అధికారికంగా కాంగ్రెస్ లో చేర్చుకోకుండా ఎలా చీఫ్ విప్ పదవి ఇస్తారని ఇటీవల మాజీ మంత్రి హరీశ్ ప్రశ్నించారు. చీఫ్ విప్ హోదాలో పట్నం మహేందర్ రెడ్డి విప్ జారీచేస్తే అది అధికార పార్టీకి వర్తిస్తుందా..? లేక బీఆర్ఎస్‌కు వర్తిస్తుందా..? అన్న సందేహాన్ని వెలిబుచ్చారు. మొత్తానికి మండలి చైర్మన్ ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడంతో ఎలాంటి రోల్ పోషిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఇలా పీఏసీ చైర్మన్, చీఫ్ విప్ పదవుల విషయంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం అందరినీ ఆలోచనలో పడేసింది. ఇప్పటికీ ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనూ, ఆయా ప్రతినిధుల నియోజకవర్గాల్లోనూ, అభిమానుల్లోనూ ఆ కన్ఫ్యూజన్ తొలగడం లేదు. అసలు తమ నేత కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లా..? లేక బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారా..? అనేది అంతుపట్టడం లేదు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీలో ఉంటే.. అధికారికంగా ఎప్పుడు చేరారు..? అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే.. వీటి వెనుక కాంగ్రెస్ పెద్ద ప్లాన్‌తోనే ఉన్నదని మరో రకంగా ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరు నేతలకు తమతమ నియోకవర్గాల్లో పట్టు ఉండడంతోపాటు కుల సమీకరణాలు సైతం కలిసొస్తాయని కాంగ్రెస్ పార్టీ ఇలా వ్యవహరించినట్లుగా టాక్ వినిపిస్తోంది. గాంధీ టెక్నికల్‌గా కాంగ్రెస్‌లో చేరకపోయినప్పటికీ పీఏసీ చైర్మన్ పదవి మాత్రం కాంగ్రెస్ ఖాతాలో ఉన్నట్లేనని చెప్పొచ్చు. మొత్తానికి రేవంత్ ముఖ్యమంత్రి అయి పది నెలలే అయినప్పటికీ తన మార్క్ రాజకీయం నడిపిస్తున్నారన్న చర్చ పొలిటికల్ సర్కిల్‌లో నడుస్తోంది.

పోరా బాబూ పో..

సమయంలో జగన్ పార్టీకి గ్రామర్ కూడా కావాలి కదా. అది తెచ్చేదే పార్టీ యంత్రాంగం. ఆ యంత్రాంగంలో నేతలు క్యాడర్ ఉంటారు. పార్టీలో నేతలు ఇపుడు తలో దిక్కూ చూస్తున్నారు. పార్టీ ఓడిన తరువాత వారికి పాత తప్పులు గుర్తుకు వస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం నాటి ముచ్చట్లు తెచ్చి పార్టీ ఆనాడు అన్యాయం చేసింది కాబట్టి ఈనాడు రాజీనామా అని ఓడిన తరువాత చల్లగా చెబుతున్నారు. సరే వారు ఎలా చెప్పినా పార్టీ వారిని దగ్గరకు తీయడంలో లేక వారి సమస్యలను ఇబ్బందులను తెలుసుకుని బుజ్జగించడమో చేయాలి కదా అన్న మాట ఉంది. నాయకులకు ఆప్షన్లు బోలెడు ఉంటాయి. వారికి ఇది కాకపోతే మరోకటి. అలాగే పార్టీకి కూడా అవకాశాలు ఉంటాయి. ఒకరు పోతే మరొకరు అన్న థియరీ ఉండనే ఉంది. కానీ అలా ఒకరు ఇద్దరు పోతే ఓకే. కానీ అదే పనిగా నేతలు అంతా క్యూ కడుతూంటే అపుడు ఏమి జరుగుతుంది. పార్టీ మీద జనాలలో వేరే సంకేతాలు వెళ్తాయి.న్ పార్టీలో ఉన్న నాయకులలో నైతిక స్థైర్యం దెబ్బ తింటుంది. అపుడు టోటల్ గా పై నుంచి దిగువ దాకా సంక్షోభం ఏర్పడుతుంది. వైసీపీలో గోదావరి జిల్లాలలో దాదాపుగా అలాంటి పరిస్థితులే ఏర్పడుతున్నాయని అంటున్నారు. ఒకరొంట ఒకరు రాజీనామాలు చేస్తున్నారు. ఇలాంటి నేతల విషయంలో అధినాయకత్వం తన వంతు బాధ్యతగా మాట్లాడితే బాగుంటుంది అని అంటున్నారు ఇక ఇతర జిల్లాలలో కూడా నాయకులు వేరే పార్టీల వైపు చూస్తున్నారు. పార్టీకి జనాదరణ ఉంది అని అధినాయకత్వం నమ్ముతోంది. కానీ ఆ విశ్వాసం నేతలలో లేదా అన్న అనుమానం కలుగుతోంది. అంటే అధినాయకత్వం ఆలోచనలకు నేతలకు మధ్య ఎక్కడో గ్యాప్ అయితే ఏర్పడింది అని అంటున్నారు. దానిని సవరించే ప్రయత్నం జరగాలని పార్టీ హితైషులు కోరుకుంటున్నారు. పెద్ద నాయకులు పార్టీ పుట్టినప్పటి నుంచి ఉన్న నాయకులు వైసీపీని వదిలేసినా అధినాయకత్వం లైట్ తీసుకుంది అన్న ప్రచారమూ ఉంది. కొత్త నేతలు వస్తారు జనం నుంచి వస్తారు అని అన్నట్లుగా కూడా వార్తలు వచ్చాయి. అది మంచిదే కానీ ఉన్న వారిని పోయేలా చేసుకోవడం ఎందుకు కొత్త వారి కోసం చూడడం ఎందుకు అన్నదే చర్చగా ఉంది. రేపు వచ్చిన వారు కూడా ఉంటారా అన్నది కూడా పెద్ద ప్రశ్నగా ఉంటుంది కదా అంటున్నారు. ఏది ఏమైనా వైసీపీ విషయంలో ఇంకా దిద్దుబాట్లు చాలా జరగాలని అంటున్నారు. ముందస్తు ఎన్నికలు వస్తాయని అంటున్నారు. ఒకవేళ అదే జరిగితే పార్టీ అతి తక్కువ టైం లోనే కీలకమైన యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరి దానికి వైసీపీ సిద్ధపడేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలంటే తగిన కసరత్తు పై నుంచే మొదలెట్టాలని అంటున్నారు.

మద్యం టెండర్లు

పాటు తీవ్ర నైరాశ్యంలో గడిపారు. ఇపుడు టీడీపీ కూటమి ప్రభుత్వం వస్తూనే పాత పాలసీనే కొనసాగించడంతో ఉత్సాహంగా దరకాస్తు చేసుకున్న వారికి మద్యం దుకాణాలు దక్కాయి. దాంతో అయిదేళ్ల పాటు తమకు ఢోకా లేదన్న హుషార్ తో వారంతా ఉన్నారు. తమ ప్రభుత్వం కంటే లిక్కర్ పాలసీ విషయంలో టీడెపీ కూటమి ప్రభుత్వమే బెటర్ అని కూడా అంటున్నారు. అదే టైం లో లాటరీ సిస్టం లో దుకాణాల కేటాయింపు చేయడం అంతా ఒక పద్ధతి ప్రకారమే చేయడం ద్వారా టీడీపీ కూటమి పెద్దలు పారదర్శకతతో వ్యవహరించారు అని పేరు తెచ్చుకున్నారు. అదే టైం లో మంత్రులను ఇతర ప్రభుత్వ ప్రతినిధులను లాటరీ విషయంలో జోక్యం చేసుకోవద్దని చెప్పడంతో చాలా చోట్ల మంత్రులు ఎమ్మెల్యేలు కూడా తమ వారికి మందు షాపులు ఇప్పించుకోలేకపోయారు అని అంటున్నారు. దాంతో టీడీపీ ద్వితీయ శ్రేణి నేతలలో అసంతృప్తి అయితే కొన్ని చోట్ల కనిపిస్తోందని అంటున్నారు. దరఖాస్తుల ద్వారా దాదాపుగా రెండు వేల కోట్ల రూపాయలు దక్కించుకున్న ప్రభుత్వం లాటరీలో జోక్యం వద్దు అని స్పష్టంగా మంత్రులకు తేల్చి చెప్పడంతో తమ్ముళ్ళకు మాత్రం అనుకున్న స్థాయిలో మద్యం దుకాణాలు దక్కలేదని అంటున్నారు. ఇక బీజేపీ వారితో పాటు ఏ పార్టీకి చెందని వారికి కూడా మద్యం దుకాణాలు దక్కాయి అంటే కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ఈ విషయంలో వ్యవహరించినట్లే అని అంటున్నారు అంతా.

ఆంధ్ర లిక్కర్ వ్యాపారంలోకి తెలంగాణ వాసులు : ఏపీలో నిర్వహించిన మద్యం టెండర్లలోనూ అదే ట్రెండ్ కనిపించింది. ఏపీతోపాటు తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ నుంచి కూడా వచ్చి టెండర్లు వేశారు. ఇందులో చాలా వరకు షాపులు పొరుగు రాష్ట్రాల వారికి దక్కాయి. అందులోనూ మహిళలకే ఎక్కువ దక్కడం విశేషం. ఏపీ మద్యం టెండర్లలో తెలంగాణ వారు కూడా అదృష్టం దక్కించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి 96వ నంబర్ షాపు కోసం 132 దరఖాస్తు వచ్చాయి. అలాగే.. 97వ షాప్ కోసం 120, పెనుగంచిప్రోలులోని 81 షాపునకు 110 దరఖాస్తులు వచ్చాయి. అయితే..ఈ మూడు లైసెన్సులు కూడా లాటరీలో తెలంగాణ వాసులకే వచ్చాయి. 96వ నంబర్ షాపు ఖమ్మం జిల్లా ఖానాపురానికి చెందిన చెరుకుపల్లి సత్యనారాయణ దక్కించుకున్నాడు. 97వ నంబర్ షాపు రాజన్నసిరిసిల్ల జిల్లాకు చెందిన బండి అనూష, 81వ షాపు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన తల్లపల్లి రాజుకు దక్కాయి. ఇక ఏలూరు జిల్లా కుక్కునూరు 121వ నంబర్ షాపు విలీన మండలాల్లో ఒకటైన వేలేరుపాడు మండలానికి చెందిన కామినేని శివకుమారి లాటరీలో దక్కించుకుంది. అలాగే.. ఖమ్మం జిల్లా వాసి కొండపల్లి గణేశ్ అయితే ఏకంగా నలుగు షాపులు దక్కించుకున్నాడు.

లిక్కర్ షాపుల్లో ఎస్వీవై రెడ్డి కుమార్తె హవా : ఈ లాటరీలో ఎస్వీవై రెడ్డి కుమార్తె సన్నపురెడ్డి సుజల ఆరు షాపులు దక్కించుకున్నారని అంటున్నారు! మైదకూరులో 111ను సన్నపురెడ్డి సుజల దక్కించుకున్నారు. ఈ జిల్లాలోనే అత్యధికంగా మైదుకూరులోని 124వ షాపుకు 53 దరఖాస్తులు అందాయి. ఈ జిల్లాలో పలు చోట్ల సిండికేట్ వ్యవహారాలు సాగుతున్నాయని అంటున్నారు.

ఏపీ లిక్కర్ లాటరీలో ఢిల్లీ వ్యాపారి : విశాఖ జిల్లాలో వైన్ షాపుల కోసం ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, సిండికేట్లు పెద్ద ఎత్తున పోటీ పడిన నేపథ్యంలో.. ఢిల్లీకి చెందిన లిక్కర్ వ్యాపారి కూడా విశాఖలోని మద్యం వ్యాపారంపై దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా ఆయన ఏకంగా 155 వైన్ షాపులకూ దరఖాస్తు చేసుకున్నారు. అమిత్ అగర్వాల్, నందినీ, సారికా, సౌరభ్ పేర్లతో దరఖాస్తులు సమర్పించారు.

మోడీ అభయం ?

అంటే సరైన సమయం చూసి ఎన్నికలకు పోవడమే మార్గమని భావిస్తున్నారు. అలా కాకుండా ఈ ఊతకర్రల ప్రభుత్వాన్ని అయిదేళ్ళూ నెట్టించుకుంటూ పోతే 2029లో ఇంకా దారుణమైన ఫలితాలు వస్తాయన్న ఆందోళన కూడా ఉందిట. సో జమిలి అన్నది కేంద్రానికి బీజేపీకి అలా అతి ముఖ్యమైన ఎత్తుగడ. మరి ఏపీలో సీఎన్ చూస్తే అలా కాదు కదా. చంద్రబాబుకు టీడీపీకి చరిత్రలో ఎరగని సీట్లు వచ్చిన ఎన్నికలు 2024లో జరిగాయి. మొత్తం సీట్లలో తొమ్మిది మాత్రమే ఓడి టోటల్ గా గెలవడం అంటే టీడీపీకి రికార్డు. అలాగే జనసేన మొత్తం 21 సీట్లు గెలిచింది. బీజేపీ పదికి ఎనిమిది గెలిచింది. వైసీపీ దారుణంగా 11 సీట్లకే పరిమితం అయింది. కూటమిదే అసెంబ్లీ. మొత్తానికి మొత్తం హవా చేస్తున్న సందర్భం ఉంది. అయిదేళ్ళ పాటు అధికారంలో ఉంటే అపరిమితమైన అధికారంతో పాటు రాజ్యసభలోనూ శాసనమండలిలోనూ పూర్తి సీట్లు దక్కుతాయి. అంతే కాదు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేరిస్తే మళ్లీ ఆదరణ దక్కుతుంది. అమరావతి పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేస్తే చరిత్రలో చంద్రబాబు వైభవం శాశ్వతం అవుతుంది. ఇలా అన్ని లెక్కలూ చూసుకుంటే షెడ్యూల్ ప్రకారం 2029 ఎన్నికలు రావడమే చంద్రబాబుకు రెండు వందల శాతం కరెక్ట్. కానీ 2027లోనే ఎన్నికలకు కేంద్రం రెడీ అవుతోంది అన్న వార్తలు వచ్చాయి. ఇటీవల చంద్రబాబు ఢిల్లీ వెళ్ళి కేంద్ర పెద్దలను కలసినపుడు జమిలి ఎన్నికల మీద ఒక క్లారిటీ వచ్చింది అని అంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రం జమిలి ఎన్నికలను జరిపించడానికి సిద్దపడుతోందని అర్థం అయింది అని అంటున్నారు అదే సమయంలో బాబుకు తగిన అభయం కూడా కేంద్ర వర్గాల నుంచి దక్కింది అని అంటున్నారు. అయిదేళ్ళలో పూర్తి చేయాల్సిన పనులు వాయువేగంతో మూడేళ్ళలో పూర్తి చేసుకోవడానికి తగిన ఆర్థిక హార్థిక సాయం కేంద్రం నుంచి ఇతోధికంగా దక్కుతుంది అని అంటున్నారు. అంటే అమరావతి పోలవరం వంటి వాటికి నిధుల కొరత లేకుండా చూడడంతో పాటు ఏపీకి దండీగా ఆర్థిక సాయం చేయడం ద్వారా కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కూడా సహకరించేలా మాట ఇచ్చారని అంటున్నారు. దాంతో పాటు 2026లోనే అసెంబ్లీ సీట్లను పెంచుతారని దాని వల్ల ఏపీలో మరో యాభై సీట్లు పెరుగుతాయని వాటి వల్ల అధికారంలో ఉన్న టీడీపీకే రాజకీయంగా భారీగా లబ్ది సమకూరుతుందని అంటున్నారు. ఇలా అన్ని విధాలుగా తాము అండగా ఉంటామన్న భరోసా కేంద్ర పెద్దల నుంచి రావడం వల్లనే చంద్రబాబు జమిలి ఎన్నికలకు పచ్చ జెండా ఊపారని అంటున్నారు దాంతో బాబులో స్పీడ్ పెరిగిందని ఆయన వరసబెట్టి చేయాల్సిన పనుల అజెండాను కూడా మార్చుకున్నారని మూడేళ్ళకే తన పొలిటికల్ క్యాలెండర్ ని సిద్ధం చేసుకుని ముందస్తు ఎన్నికలకు వడివడిగా అడుగులు వేస్తున్నారు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే జమిలి ఎన్నికలు టీడీపీకి జనసేనకు బీజేపీకి లాభంగా ఉండేలా ఏపీ విషయంలో కేంద్ర పెద్దలు తగిన చర్యలు తీసుకుంటారు అని అంటున్నారు. దాంతోనే రెండేళ్ళు ముందుగా ఎన్నికలు జరిగినా అదే మెజారిటీతో సీట్లు గెలిచేలా బాబు మార్క్ పాలిటిక్స్ కి తెర తీస్తున్నారు అని అంటున్నారు. సో చూడాలి మరి ఏమి జరుగుతుందో.

పవన్‌కు ఇబ్బందులు

ఉద్దేశించి హోదాను పాచిపోయిన లడ్డూతో పోలుస్తూ.. బహిరంగ సభలో పవన్ కల్యాణ్ చేసిన ఎటకారం.. ఆవేశపూరిత వ్యాఖ్యలు అప్పట్లో పెను సంచలనంగా మారాయి. ఆ తర్వాతి కాలంలో ఈ వ్యాఖ్యలపై జరిగిన చర్చ అంతా ఇంతా కాదు. ఆసక్తికరమైన విషయం ఏమంటే..పాచిపోయిన లడ్డూ వ్యాఖ్యలతో పవన్ ఇమేజ్ ప్రజల్లో పెరిగితే.. రాజకీయ వర్గాల్లో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితి. దీనికి కారణం.. సూపర్ హిట్ అయిన పాచిపోయిన లడ్డూ వ్యాఖ్యల్ని ఆ తర్వాత పవన్ నోటి నుంచి రావటం ఆగిపోవటమే. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ. పాచిపోయిన లడ్డూల మాటేంటి? అంటూ ఆయన్ను ఎంత ఎటకారం చేశారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పాచిపోయిన లడ్డూ మాటలోని ఫోర్సు బాగానే ఉన్నా.. దాని కారణంగా తనకు ఎదురయ్యే ఇబ్బందుల్ని గుర్తించిన పవన్ కల్యాణ్.. ఆ తర్వాత ఆ మాటను మాట్లాడితే ఒట్టు అన్నట్లుగా మారింది. పవన్ ను ప్రశ్నించాలనుకునే రాజకీయ ప్రత్యర్థులు.. ఆయన్ను ఇరుకున పెట్టేందుకు పాచిపోయిన లడ్డూ మాటల్ని ప్రస్తావించటం కనిపిస్తుంది. పాచిపోయిన లడ్డూలంటూ మోడీ సర్కారుపై నిప్పులు చెరిగిన పవన్.. ఆ తర్వాత నుంచి ఆ ఇష్యూను మాట్లాడటం మానేశారు. కట్ చేస్తే.. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత తిరుమల శ్రీవారి లడ్డూ అంశాన్ని టేకప్ చేశారు పవన్ కల్యాణ్. ఈసారి కూడా ఆయనకు ఎదురుదెబ్బలు తప్పట్లేదు. పవన్ లాంటి క్లీన్ చిట్ ఉన్న రాజకీయ అధినేత ఒక అంశాన్ని టేకప్ చేసినప్పుడు 360 డిగ్రీస్ లో ఆ అంశాన్ని చూడటం.. తాను ఏ అంశాన్ని అయితే ఫోకస్ చేస్తున్నాడో.. దానికి సంబంధించిన అంశాల్ని ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. తాను లేవనెత్తిన అంశానికి సంబంధించిన ప్రశ్నల్ని తానే ఆన్సర్ చేసేలా వ్యవహరిస్తే.. విమర్శలు తగ్గే వీలుంటుంది. ప్రజల్లో ఆదరణ పెరుగుతుంది. లడ్డూ ఎపిసోడ్ లో పవన్ అండ్ కో ప్రస్తావించిన అంశాలకు సంబంధించిన ఉప ప్రశ్నలు ఇప్పుడు ప్రముఖంగా మారి.. వాటికి ఆన్సర్లు చెప్పాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఇదంతా చూసినప్పుడు.. లడ్డూలు.. ఎప్పుడూ పవన్ కు కలిసి వచ్చేలా లేవన్న భావన కలుగక మానదు. ఈసారి లడ్డూ రిలేటెడ్ ఇష్యూస్ ను టేకప్ చేసే వేళలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పిఠాపురం వర్మ ?

మురిసిపోవ డాలు ఒక ఎత్తు అయితే మరో వైపు చూస్తే టీడీపీలో కీలక నేతలు తమ వైభోగం అంతా గత కాలం అని చింతిస్తున్నారు అని అంటున్నారు. పిఠాపురం మాకు గోపురం అని పాడుకున్న పాటలు అన్నీ ఫ్లాష్ బ్యాక్ గీతాలే అని మధనపడుతున్నారుట. ఇక పిఠాపురం లో టీడీపీకి వర్మ అనే గట్టి నాయకుడు ఉన్నారు. ఆయన పేరులోనే సామాజిక వర్గం సంకేతం ఉంది. పిఠాపురంలో ఒక బలమైన సామాజిక వర్గం నూటికి ఎనభై శాతం ఉన్నారు. అయినా వర్మ 2014 ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా గెలిచి విజయ ఢంకా మోగించారు అంటే అది ఆయన గొప్పతనం అంటున్నారు. ఆయన మీద అభిమానం సామాజిక హద్దులు దాటి ముందుకు సాగిందని అంటున్నారు అలా అందరి వాడుగా ఉన్న వర్మ 2024 ఎన్నికల్లో టీడీపీ నుంచి డ్యాం ష్యూర్ గా గెలిచి ఎమ్మెల్యే కావాల్సిన వారు అని అంటారు. అయితే చివరి నిముషంలో జరిగిన రాజకీయ సమీకరణలు పొత్తుల ఎత్తులతో వర్మ సీటు చిత్తు అయింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అక్కడ నుంచి పోటీ చేసి గెలిచారు. అలా ఆయన పిఠాపురాన్ని తన సొంత సీటు గా మార్చుకునే ప్రయత్నంలో ఉన్నారు ఈసారి కాకపోతే వచ్చేసారి అంటే కొంత ఆశ ఉంటుంది. కానీ అది కాస్తా ఇక దక్కదు అనుకుంటేనే తీరని బెంగ ఉంటుంది. ఇపుడు పిఠాపురం వర్మ పరిస్థితి అలాగే ఉంది. వచ్చే ఎన్నికల్లో నూరు శాతం పవన్ మళ్ళీ అక్కడ నుంచి పోటీ చేస్తారు. ఒకవేళ ఆయన కాదు అనుకుంటే జనసేనలో కీలక నేతలు కూడా రెడీ అంటూ కర్చీఫ్ వేశారు. పిఠాపురంలో జనసేన వర్సెస్ టీడీపీ అన్నట్లుగా రాజకీయం సాగుతోంది. కూటమిలో చిచ్చు అక్కడే మొదలైంది అని అంటున్నారు ఇటీవల జరిగిన పిఠాపురం అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికల్లో పొత్తు కుదరక జనసేన టీడీపీ విడివిడిగా పోటీ చేస్తే జనసేన నాలుగు డైరెక్టర్లను గెలుచుకుంది. ఒక డైరెక్టర్ పోస్ట్ ఇండిపెండెంట్ కి దక్కింది. ఇక్కడ టీడీపీ ఇబ్బందుల పాలు అయింది. వర్మ అనుచరులు ఓటమి చెందారు అని అంటున్నారు. దాంతో పిఠాపురంలో వర్గం వర్గం రగులుతోంది. తమను దెబ్బ తీస్తున్నారని మండుతోంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే గా సీనియర్ నేతగా వర్మకు తగిన గౌరవం దక్కలేదని కూడా ఆయన అనుచరులు మధన పడుతున్నారు. ఇక పవన్ కి ఎమ్మెల్యే సీటు త్యాగం చేస్తే వర్మకు తొలి ఎమ్మెల్సీ పదవి అని నాడు ఇచ్చిన హామీలు ఇపుడు ఏమయ్యాయని కూడా అంటున్న నేపథ్యం ఉంది. ఈ నేపథ్యంలో వర్మ ఇటీవల టీడీపీ అధినాయకుడు చంద్రబాబుని కలసి తన గోడు అంతా వెళ్లబోసుకున్నారని ప్రచారం సాగుతోంది. పిఠాపురంలో జనసేన టీడీపీల మధ్య పొరపొచ్చాలు ఎలా వచ్చాయి అందులో జనసేన నేతల పాత్ర ఎంతవరకూ ఉంది అన్నది ఆయన నిశితంగా వివరించారు అని అంటున్నారు దానిని చక్కదిద్దాలని కూడా ఆయన కోరుతున్నారు అని చెబుతున్నారు. అన్ని విషయాల్లో సహాయ నిరాకరణ చేస్తున్నారని పార్టీని చులకన చేస్తున్నారు అని కూడా ఆయన ఫిర్యాదు లాంటిదే చేశారు అని అంటున్నారు. మరి దీని మీద టీడీపీ హై కమాండ్ ఎలా రియాక్ట్ అవుతుంది, ఏ విధంగా వర్మకు న్యాయం చేస్తుంది అన్నది చూడాలి. ఏది ఏమైనా కూటమి సర్కార్ ఏర్పడిన ఆరు నెలల వ్యవధిలోనే పిఠాపురం నుంచే లుకలుకలు మొదలై ఇవి ఇపుడు పెద్దవి అయితే ముందు ముందు ఎలా ఉంటుంది అన్నది కూడా అంతా చర్చించుకుంటున్నారు.

అత్యధిక ప్రాధాన్యత

పోలీస్ యంత్రాగాన్ని అప్రమత్తం చేయడమే కాకుండా నిందితులను వెంటనే పట్టుకుని శిక్షపడేలా చేయడం జరుగుచున్నదన్నారు. ఈ నెల 12 వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారం జరగడం అనేది ఒక దురదృష్టకరమైన సంఘటన అని, అయితే ఈ కేసుకు సంబందించిన నిందితులను 48 గంటల్లోనే పట్టుకుని రిమాండుకు పంపడం జరిగిందన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా విజయవాడ ఇంద్ర కీలాద్రిపై మరియు తిరుమల్లో బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసే పనుల్లో పోలీసు యంత్రాంగం అంతా నిమగ్నమై ఉన్నప్పటికీ, అత్యాధునికి సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో కొండలు కోనలు అనకుండా 200 కి.మి. పాటు వెంటాడి ఐదుగురు నిందితులను 48 గంటల్లోనే పట్టుకోవడం జరిగిందన్నారు. వీరిలో ఒక నిందితుడు 14 వ ఏట నుండే పలు రేప్ కేసులు, దొంగతనాల్లో ప్రమేయం ఉన్న నేరచరితుడని, అతని పై దాదాపు 37 కేసుల వరకూ నమోదు అయినట్లు ఆమె తెలిపారు. అదే విధంగా బాపట్ల జిల్లాలో ఒక మహిళపై అత్యాచారం జరిపి హత్య చేసిన కేసుకు సంబందించిన నిందితులను కూడా 42 గంటల్లో పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ రెండు కేసుల విషయంలో నిందితులకు తక్షణమే కఠిన శిక్షలు పడేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక కోర్టుకు అప్పగించి విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగ్గట్టుగా రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానానికి ఒక లేఖను కూడా వ్రాయడం జరుగుచున్నదని ఆమె తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలను మరింత పటిష్టంగా అమలు పర్చాలనే లక్ష్యంతో రాష్ర వ్యాప్తంగా అన్ని ముఖ్యమైన కూడళ్లు, ప్రాంతాలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, ప్రభుత్వ, ప్రైవేటు వసతి గృహాలు, కళాశాలలు, పాఠశాలల వద్ద సి.సి. కెమేరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ప్రైవేటు సంస్థలు, ప్రాంగణాల్లో ఉండే సి.సి. కెమెరాలను పోలీస్ శాఖతో అనుసంధానం చేస్తే వెంటనే నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సి.సి. కెమేరాలు లేని చోట్ల డ్రోన్ల సహకారంతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుచున్నదని, డ్రోన్లు కూడా లేని చోట మొబైల్ ఫోన్ నే ఆయుధంగా ఉపయోగిస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు రాష్ట్ర ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పోలీస్ వారి తక్షణ సహకారానికై 112 లేదా 100 కు ఫోన్ చేయాలని ఆమె కోరారు. మహిళలు, చిన్నారులపై జరిగే అత్యాచారాలు, దాడులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా ఈ నెంబర్లకు చేయవచ్చని, అయితే ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అవసరమైతే వారికి భద్రత కూడా కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

- *2021లో కావ్యశ్రీ నుంచి రూ. 3 లక్షలు అప్పుగా తీసుకున్న నల్లూరి శ్రీనివాస్*
- *ఈవెంట్ కోసం రాజమండ్రి వచ్చిన కావ్యశ్రీ*
- *డబ్బుల కోసం అడిగితే ఆఫీసుకు రమ్మన్న శ్రీనివాస్*
- *అక్కడ లేకపోవడంతో ఇంటికి వెళ్లిన వారిపై దాడి*



రాజమండ్రిలో ఈవెంట్ యాంకర్‌పై

వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ అనుచరుడి దాడి

రాజమండ్రి, విశ్వం వాయిస్ న్యూస్ రాజమండ్రిలో ఓ ఈవెంట్ యాంకర్, ఆమె తండ్రిపై వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ ముఖ్య అనుచరుడు దాడికి పాల్ప డ్డాడు. నల్లూరి శ్రీనివాస్, ఆయన కుమారుడు అభిషేక్ 2021లో యాంకర్, ఈవెంట్ ఆర్గనైజర్ అయిన కావ్యశ్రీ వద్ద రూ. 3 లక్షలు అప్పుగా తీసుకున్నారు. అప్పుడు తీర్చమని అడిగినందుకు తాజాగా కావ్యశ్రీ, ఆయన తండ్రి నాగరాజుపై శ్రీనివాస్ దాడికి పాల్పడినట్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో నాగరాజు పే ర్కొన్నారు. ఓ ఈవెంట్ కోసం రాజమండ్రి వచ్చిన కావ్యశ్రీ డబ్బుల గురించి శ్రీని వాస్‌ను ప్రశ్నిస్తే ఆఫీసుకు రమ్మన్నారని, కానీ, అక్కడికి వెళ్లాక వారు కనిపిం చలేదని కావ్యశ్రీ పేర్కొన్నారు. దీంతో తండ్రితో కలిసి ఆయన ఇంటికి వెళ్లినట్టు చెప్పారు. ఇంటికి వచ్చి డబ్బులు అడుగుతారా? అని బూతులు తిడుతూ తన తండ్రిపై దాడిచేశారని ఆరోపించారు.



బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

ఇది బలపడి వాయుగుండంగా మారే అవకాశం

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ తదుపరి 2 రోజులలో పశ్చిమ–వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, దక్షిణకోస్తా తీరాల వైపు కదు లుతుంది దీని ప్రభావంతో ఇవాళ, రేపు దక్షిణకోస్తా, రాయలసీమలో విస్తృతంగా వర్షాలు కొన్ని చోట్ల భారీ నుండి అతిభారీ వర్షాలు. పలుచోట్ల అతితీవ్రభారీవర్షాలు కురిసే అవకాశం ఇవాళ పశ్చి మగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీవర్షాలు కురిసే అవకాశం గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీవర్షాలు కురిసే అవకాశం నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీవర్షాలు కురిసే అవకాశం మిగత జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ఎడిటర్ వాయిస్

EDITORIAL

'బాటిల్' గరళం

మనం నిత్యావసర వస్తువు కన్నా మిన్నగా వినియోగించే నీళ్ల సీసా మన ఆరోగ్యాన్ని హరిస్తుందని, పర్యావరణానికి అనర్థం కలిగిస్తుందని తెలిస్తే కాళ్ల కింద భూమి ఒక్కసారిగా కంపించినట్లే ఉంటుంది. చిన్న పెద్ద, పిల్ల ముసలి అనునిత్యం ఉపయోగించే ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు మోసుకొచ్చిన పెను ఉత్పాతాన్ని విడమర్చి యావత్ ప్రపంచాన్నీ ఉలికిపాటుకు గురి చేసింది బ్రిటీష్ మెడికల్ జర్నల్ అధ్యయనం. ప్రపంచ వ్యాప్తంగా నిమిషానికి పది లక్షల ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల అమ్మకం జరుగుతోందని స్టడీ రిపోర్టు వెల్లడించింది. ఇది వ్యాపార టర్నోవర్ సంబంధిత లెక్క. ఒక వాటర్ బాటిల్‌లో మూడు లక్షల వరకు మైక్రో ప్లాస్టిక్ కణాలు ఉంటాయన్న కఠోర వాస్తవం కలవరపాటుకు గురి చేస్తుంది. మైక్రో ప్లాస్టిక్ కణాలు అనేక వ్యాధులకు కారకాలని వైద్య శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. వాటర్ బాటిల్ నీటిలో అత్యంత ప్రమాదకరమైన మైక్రో ప్లాస్టిక్‌లు, బిపిఎ వంటి రసాయనాలు విడుదలవుతూ ఉంటాయి. వీటిలో 90 శాతం నానో ప్లాస్టిక్ కణాలే. ఇవి మనుషుల్లో పునరుత్పత్తి హార్మోన్లు, థైరాయిడ్ హార్మోన్లు, రోగనిరోధక శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతాయి. రక్తపోటు, గుండె, మధుమేహం, ఊబకాయంతో పాటు మానవ అవయవాలపై దాడి చేస్తాయి. అనాదిగా పంచ భూతాల్లో ఒకటిగా, ప్రాణాధారంగా భావించే నీరే గరళం కావడం ఆందోళన కలిగించే విషయం. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు పర్యావరణానికి, జీవకోటికి కలిగించే ఆపద అంతా ఇంతా కాదని బ్రిటీష్ మెడికల్ జర్నల్ పేర్కొంది. అమ్మకం జరుగుతున్న బాటిళ్లల్లో కేవలం 30 శాతమే రీసైక్లింగ్ అవుతుండగా, మిగతా 70 శాతం బాటిళ్లూ భూమిలో, నీటిలో, ప్రకృతిలో కలిసి పోతున్నాయి. ప్లాస్టిక్ కణం నశించడానికి ఏళ్ల సంవత్సరాలు పడుతుందన్నది శాస్త్రవేత్తల హెచ్చరిక. ఈ లెక్కన వాటర్ బాటిళ్లు పర్యావరణానికి కలిగించే నష్టం ఊహించడానికి భయమేస్తుంది.

మరో భయంకర నిజమేంటంటే ప్లాస్టిక్ బాటిల్స్ 600 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తున్నాయి. భూమి మీద కార్బన్ డయాక్సైడ్ మోతాదు ఎక్కువైతే మనుషులు, జీవరాశి బతక గలుగుతుందా? ప్రపంచ వ్యాప్తంగా నీటి సంరక్షణ మీద చర్చ జరుగుతోంది.

నీటిని కాపాడుకోకపోతే భవిష్యత్తు ఉండదని ప్రమాద ఘంటికలు మోగిస్తున్నారు.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

మాచవరం వద్ద

కుంగిపోయిన రైల్వే ట్రాక్

మాచవరం, విశ్వం వాయిస్ న్యూస్
గుంటూరు జిల్లా పొన్నూరు మండల పరిధిలోని మాచవరం వద్ద రైల్వే ట్రాక్ కుంగిపోయింది. దీంతో విజయవాడ–చెన్నై మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తిరుపతి–సికింద్రాబాబ్ వందేభారత్ ఎక్స్ప్రెస్కు సైతం ఇబ్బందులు ఎదురయ్యాయి. స్పందించిన అధికారులు వెంటనే రైలును వెనక్కి మళ్లించి అప్పికట్ల రైల్వే స్టేషన్లో నిలిపివేశారు. అప్పికట్ల స్టేషన్ నుంచి మూడో లైన్ ద్వారా వందేభారత్ రైలు సికింద్రాబాద్ బయల్దేరింది.

హర్యానా హ్యాట్రిక్ విజయం

కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి

హర్యానాలో హ్యాట్రిక్ విజయం

అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:
అనపర్తి నియోజకవర్గం అనపర్తి దేవి చౌక్ సెంటర్ లో హర్యానా ఎన్నికలలో బీజేపి హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా బాణా సంచా కాల్చి, కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ శివరామకృష్ణంరాజు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్‌డిఎ నాయకులు, అనపర్తి మండలం ఎన్‌డిఎ నాయకులు, కార్యకర్తలు, అనపర్తి టౌన్ ఎన్‌డిఎ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమలాపురంలో థియేటర్ వద్ద

జూ.యన్ టి ఆర్ ఫ్యాన్స్ సందడి

6TV
STUDIO N
hmtv
ABN

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్
ప్రపంచవ్యాప్తంగా 16 రోజుల కలెక్షన్లలో 500 కోట్లతోముందుకు దూసు కుపోతున్న దేవర. మూవీ ఈ సందర్భంగా,సినీ హీరో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ను అభినందించి,చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ రాయుడు బాబ్జి. జూనియర్ ఎన్టీఆర్ దేవర సినిమా, 16 రోజులకే ప్రపంచవ్యాప్తంగా, 500 కోట్ల క్రాస్ వసూలు చేసినందుకు, అమలాపురంలో కోటి 7లక్షలు వసూలు చేసిన సందర్భంగా, రాయుడు బాబ్జి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు. దేవర సినిమా ఈ విధంగా కలెక్షన్లతో ముందుకు దూసుకు వెళ్తున్నందుకు, సంతోషాన్ని వ్యక్తం చేసిన స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్ అసోసియేషన్ కన్వీనర్ రాయుడు బాబ్జి ఆధ్వర్యంలో కేకును కట్ చేసి బాణాసంచి కాల్చి సంబరాలు చేసుకున్న ఎన్టీఆర్ ఫాన్స్ అనంతరం వెయ్యమందికి పైగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించిన అమలాపురం ఎన్టీఆర్ అభిమానులు. దేవర చిత్రం అమలాపురంలో ఒక కోటి ఏడు లక్షలు 16 రోజులకి వసూలు చేయటం సరి కొత్త రికార్డు అని రాయుడు బాబ్జి తెలియజేశారు.

గుడివాడ నియోజకవర్గంలో నీటి నమూనాల సేకరణ

ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో తాగు నీటి నాణ్యత పరీక్షలు
44 మంది ఇంజినీరింగ్ సహాయకులతో ఆరు బృందాలు ఏర్పాటు
మూడు మండలాల్లో పర్యటించి నమూనాలు సేకరించి, ల్యాబ్స్ లో పరీక్షలు

గుడివాడ, విశ్వం వాయిస్ న్యూస్ 'పల్లె పండుగ' కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి గుడివాడ నియోజక వర్గంలోని 44 నివాస ప్రాంతాల్లో తాగు నీటి సమస్య, అక్కడ ఉన్న నీరు రంగు మారిపోయి ఉన్న సమస్య వచ్చాయి. తక్షణమే ఆ ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని, అక్కడ ఉన్న నీటిని పరీక్షించాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు పల్లె పండుగ వేదిక నుంచే ఆదేశాలు ఇచ్చారు.

ఈ మేరకు ఆర్.డబ్ల్యూ.ఎస్. యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి నమూనాల సేకరణ మొదలుపెట్టింది. గుడివాడ నియోజక వర్గంలోని నందివాడ, గుడివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో నీరు రంగు మారిపోయి తాగేందుకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదని ఎమ్మెల్యే శ్రీ వెనిగండ్ల రాము గారు రంగు మారిన నీటిని సీసాల్లో చూపించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు వెంటనే స్పందించి ఆదేశాలు ఇచ్చారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా ఆరు బృందాలను ఏర్పాటు చేశారు. 44 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ ఈ బృందాల్లో ఉన్నారు. గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లోని ఏడు నివాస ప్రాంతాలలో వీరు మంగళవారం పర్యటించి నీటి నమూనాలు సేకరించారు.

అక్కడి ప్రజల నుంచి వివరాలు సేకరించి నమోదు చేసుకున్నారు. ఈ నీటి నమూనాలను ల్యాబ్స్ కి పంపించారు. నీటి పరీక్షలు నిర్వహిస్తున్నామని, స్వచ్ఛమైన తాగు నీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు ఉప ముఖ్యమంత్రి వారి కార్యాలయానికి వివరాలు అందించారు.

యువత వజ్రం లాంటి వారు

- నవభారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్

District: 320A
LIONS CLUB OF HYDERABAD
NAVA BHARATH
VANITHA BHARATH
LEO CLUB OF BALA BHARATH
ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం

హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:
యువత వజ్రం లాంటి వారిని నవభారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. అక్టోబర్ 15న ఎ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ హాల్ లో నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువత -సవాళ్ళు అనే అంశంపై ఉచిత సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ యువ శక్తిని సాన పెడితే ఉన్నతంగా ఎదగుతారని చెప్పారు.యువత దేశానికి మౌలిక స్థంభం వంటి వారున్నారు. వారు సమాజానికి మార్పును తీసుకురావడంలో, భవిష్యత్ పటిష్టతను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు.అయితే, ఈ మార్పును సాధించడంలో యువత అనేక సవాళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సవాళ్లు వారి వ్యక్తిగత అభివృద్ధి, కుటుంబ, సమాజ అవసరాలకు సంబంధించినవిగా ఉంటాయన్నారు. ఆర్థిక పరిస్థితులు, మార్కెట్ అస్థిరతలు కూడా యువతకు ఇబ్బందికరంగా మారుతున్నాయన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థ యువతను మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తయారు చేయడంలో కొంత వెనుకబడి ఉందన్నారు. సాంకేతికతలోని మార్పులు, వృత్తిపరమైన నైపుణ్యాల్లో ఆధునికత తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. జీవన ప్రయాణంలో కష్టాలు, విఫలాలు ఎదురవుతాయి, కానీ వాటిని అధిగమించే ధైర్యం యువత లో ఉండాలన్నారు." తీవ్రమైన పోటీ, భవిష్యత్తు భయాలు, నిరాశ వంటి అంశాలు యువత మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యల వల్ల వారికి మానసిక అండ చాలా అవసరమని తెలిపారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ తెలంగాణా అధ్యక్షుడు సాగర్ల రఘు మాట్లాడుతూ సమాజంలో సాంప్రదాయాలు ఆధునికత మధ్య పోరాటం, కుటుంబం, సంస్కృతి, వ్యవహారాల్లో సమతౌల్యం కుదుర్చుకోవడం యువత కు కష్టం అవుతోందన్నారు. ఆహారపు అలవాట్లు, ఫిట్‌నెస్ మీద శ్రద్ధ తీసుకోవాలన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయాల్లో వచ్చే మార్పులను అర్థం చేసుకోవాలన్నారు. విలు వలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.టెక్నాలజీ సద్వినియోగం పట్ల చైతన్యం రావాలన్నారు. యువతకు సరైన మార్గదర్శనం, సౌకర్యాల పట్ల మద్దతు ఇవ్వడం ద్వారా వారు తమ సవాళ్లను జయించి, దేశాభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించ గలరని తెలిపారు. ఈ కార్యక్రమం లో జి.కృష్ణవేణీ, పి.స్వరూపారాణి, కె.శోభారాణి యువత పాల్గొన్నారు.

"పల్లె పండుగ"తో గ్రామాల అభివృద్ధికి మహర్దశ : మంత్రి సవితమ్మ

పెనుకొండ, విశ్వం వాయిస్ న్యూస్
శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం ఊటుకురు పంచాయతీలో నిర్వహించిన "పల్లె పండుగ" కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవితమ్మ గారు. అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసిన మంత్రి సవితమ్మ గత ప్రభుత్వం గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, గ్రామాల అభివృద్ధికి ఎన్‌డిఎ ప్రభుత్వం కట్టుబడి ఉందని బసవన పల్లి గ్రామంలో చెట్లు నాటి అనంతరం ఉటుకురు గ్రామంలో 40 లక్షల రూపాయల నిధులతో సి సి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ అధికారులు నాయకులు.

పంటలకు ఎరువులను అధికంగా వాడటం వలన

అనర్ధాలు ఎదురవుతాయి

అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్
పంటలకు ఎరువులను అధికంగా వాడటం వలన అనర్ధాలు ఎదురవుతాయని కోనసీమ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు అన్నారు. అంబాజీపేట మండలంలోని ముక్కామల, కముజువారి లంకలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోస్ పాల్గొన్నారు. పంటలకు ఎరువులను అధికంగా వాడడం వలన పురుగు తెగులు వస్తుందని అన్నారు.

రైతులందరూ నత్రజని ఎరువులను తగ్గించు వాడాలని సూచించారు. అదే విధంగా పంట సాగుపై రైతులకు ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సిహెచ్ది విజయకుమార్, ఎస్.జే.వి రామ్మోహన్ రావు, గంటి కుర్మా రావు, పిల్ల ఏసు, బొక్క శ్రీనివాసరావు, సుంకర చిన బాల యోగి, ఏఈఓ దుర్గారావు, జిల్లా వనరుల అధికారి మనో హర్ రావు, హెచ్ఈఓ వెంకటేశ్వరరావు కముజువారి లంక గ్రామ సర్పంచ్ సరస్వతుల సుబ్రహ్మణ్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నివాళులు

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్
మాజీ భారత రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక గడియారస్తంభం సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. భారత అణు పితామహుడుగా మన్ననలు అందు కున్న అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం జిల్లా ధనుష్కోడిలో జన్మించారు. చిన్నతనంలో పేపర్ బాయ్ గా జీవితం ప్రారంభించిన ఆయన విద్య మీద ఉన్న మక్కువతో అంచెలంచెలుగా ఎదిగి భారత అణు పితామహుడు "మిస్సైల్ మాన్" గా వెలుగొందారు.. ఆయన జన్మించిన అక్టోబర్ 15వ తారీఖు ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోకా వెంకట సుబ్బారావు, అరిగెల తేజ వెంకటేష్, ఎండి బషీర్, హుస్సేన్, డాక్టర్ రామకృష్ణ, ఫిరోజ్, కరీముల్లా బాబా, షరీఫ్, నవత అలీ, షఫీ, రఫీ, సాదఖ్ అలీ, వ్రె సూరిబాబు, నాయుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

దుర్గమ్మను దర్శించుకున్న మెట్ల సత్య

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్
అమలాపురం పట్టణం, శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్న వరాత్రుల మహోత్సవం 34వ వార్షికోత్సవం, కల్వకొలనువీధి, శ్రీ వేపచెట్టు కనకదుర్గ ఆలయంనకు అన్నప్రసాద కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారి దివ్య దర్శనం చేసుకొని ప్రసాదం స్వీకరించి కమిటీ సభ్యులు బోణం శ్రీనివాసశ్రీరంగం, ఏడిద శ్రీను లను అభినందించిన, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు తనయుడు మెట్ల సత్య. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నల్లా మల్లిబాబు, పట్టణ కార్యదర్శి నల్లా సుబ్బారావు, ది. అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్తిబాబు, శ్రీను గంధం తదితరులు పాల్గొన్నారు..

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/
అక్టోబర్/16/2024

www.viswamvoice.com

పేరుకే ఫ్రీ ఇసుక !

ప్రజలను పీక్కుతింటున్నారు

ఫ్రీ ఇసుక పేరుతో ప్రజలకే పంగాణామాలు ▸▸ కలిసి కట్టుగా కాసులు కుమ్మేస్తున్న కూటమి నాయకులా ?

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఎన్నికలు హామీలో భాగంగా ప్రజలకు ఫ్రీ గా ఇసుక అందిస్తాం అని చెప్పి గెలిచిన తరువాత ఓటు వేసిన ప్రజలకే పంగాణామాలు పెట్టిన సందర్భం. వివరాలు ఇలా వున్నాయి రాయవరం మండలంలో సోమవారం నాడు రాయవరం పరిధిలో వున్న పలు గ్రామాలలో ఇసుక లారి వచ్చాయి. అయితే ఇందులో ఫ్రీ ఇసుక అని బుక్ చేసుకొన్న వారు ఇసుక లారిలో వున్న లోడును చూసి అవ్వాక్ అయేలా ఉండే పరిస్థితి. ఇదేంటి అని లారి డ్రైవర్ ని అడిగితే మాకేం తెలుసు మీరు వచ్చి రెంప్ ఓనర్ లను అడగండి అంటున్నారు. 20 టన్నులు ఇసుక బుక్ చేస్తుంటే 10 టన్నులు వస్తుంది. 5 టన్నులు బుక్ చేస్తే రెండున్నరా టన్నులు వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒక వెళ్ల తిరిగి వెనక్కి పంపిస్తే ఆన్లైన్ లో కట్టిన సొమ్ము తిరిగి వస్తుందో లేదోనని భయంతో ఎంత వస్తే అంతే చాలు అనుకుంటున్న పరిస్థితి. డబ్బులు పోయి, ఇబ్బందులు వస్తాయో అని ఆలోచిస్తూ ఉండే పరిస్థితి. ఇసుక పేరు చెప్పి నిరుపేదలను నిలువునా దోచేసుకుంటున్నారని, పేరుకే ఫ్రీ ఇసుక కాని ప్రజలుని పీక్కుకుని తింటున్నారని కూటమి ప్రభుత్వంపై కోపంగా వున్నారని సమాచారం. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులుకు అండగా ఉంటాం అని చెప్పుకుంటున్న ఇలా ఇసుక దోపిడీ చేస్తే ఇంకెలా పనులు వుంటాయని, తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకుని ఈ ఇసుక దోపిడీని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసే దిశగా అడుగులు పడేలా ఉన్నాయని అంచనా వేస్తున్నారు ప్రజలు. ఇలానే కొనసాగితే వచ్చే ఎన్నికలులో కూటమి ప్రభుత్వంకు కష్టకాలం వచ్చే పరిస్థితి ఎదుర్కోవాల్సి ఉంటుందని ప్రజలు వాదన గట్టిగానే వుందని సమాచారం. ఒక్క ఇసుక లోనే కాకుండా ఫ్రీ బస్ అన్నారు కనీసం ఇప్పటికి అందుబాటులో కి రాలేదుని అమిలే తప్ప అమలు చెయ్యడం ఎప్పుడు అని గుర్రుగా ఉన్నారనుకుంటున్నారు.



రావలసినంత ఇసుక రాక ఇంకెలా బ్రతకాలి అని ఆలోచిస్తూ ఆర్థిక ఇబ్బందులుతో శతమతం అయ్యే పరిస్థితి.

ఇంతకీ తప్పు ఎవరిది? నాయకులుదా లేకపోతే గెలిపించిన ప్రజలదా?

ఫ్రీ ఇసుక పేరుతో రిచ్ లలో దళ్లారులు దందానా లేకపోతే రాజకీయ నాయకులు అందదండలతో ప్రజలను దోచుకుంటున్నారా అని గెలిపించిన ప్రజలే ప్రశ్నలు వేసుకుంటున్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ముందు అనేక హామీలు ఇచ్చినా ఎప్పటికి ఏది నెరవేర లేదు అని జనాలలో చర్చ జరుగుతుంది అనే వాదన వుంది. గత వైసీపీ ప్రభుత్వం మీద ఇసుక విషయంలో అనేక ఆరోపణలు చేసిన కూటమి ఇప్పుడు అంతకన్నా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చామాచారం. ఇంతకీ దళారులతో సహా నాయకులు అందరూ ఆర్థికంగా వుంటున్నారు అని మోసపోయేదు ప్రజలే అని ఏమి చెయ్యాలో దిక్కుతోచని శిస్థితిలో వుంటున్నారని అయితే ఎక్కడ కంప్లైంట్ ఇవ్వాలో తెలియక, ఒక వెళ్ళ ఇస్తే అధికార పార్టీలు నాయకులు వల్ల ఎమ్ ఇబ్బందులు వస్తాయో అని ఆలోచిస్తూ ఉండే



అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

యాంకర్ చోటు ఆధ్వర్యంలో ఘనంగా భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలో ఘన నివాళి ఎమ్మెల్యే జక్కంపూడిరాజా

రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. మంగళవారం యాంకర్ చోటు ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ 93వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఏపీ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.కే విశ్వేశ్వర రెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ,సీసీసీ ఛానల్ ఎండి పంతం కొండలరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం దేశంలో అనేక సంస్కరణ తీసుకు వచ్చారని అన్నాడు సైన్స్ అండ్ టెక్నాలజీలో ఆయన ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి గడించారని వివరించారు. యాంకర్ చోటు ఆధ్వర్యంలో దేశంలోనే మొట్టమొదటి సారిగా రాజమహేంద్రవరంలో అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఆయన జయంతి, వర్ధంతి లను ప్రతి ఏడాది క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం, రతన్ టాటాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాంకర్ చోటు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బోడా వెంకట్, ఆదిత్య విద్యాసంస్థల ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక పాలసీపై

అపోహాలకు తావులేదు

జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్

అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ : అమలాపురం అక్టోబర్ 15: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని (ఈ నెల 15) బుధవారం నుండి పూర్తిస్థాయిలో డిమాండ్ సప్లై లకు కనుగుణంగా అత్యంత పారదర్శకంగా ఎటువంటి అపోహాలకు ప్రతికూల వార్తలకు తావు లేకుండా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ గనులు భూగర్భ శాఖ మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లకు సూచించారు. మంగళవారం ముఖ్య కార్యదర్శి అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నూతన ఉచిత ఇసుక నిర్వహణ విధాన సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లకు జాయింట్ కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాల వారీగా ఇసుక రీచ్ లు అందుబాటు ఓపెన్ రీచ్ లలో ఇసుక లభ్యత, ఏజెన్సీల ఎంపిక ఆఫ్లైన్ ఆన్లైన్ బుకింగ్ ఇసుక త్రవ్వకాలు, స్టాండర్డ్ ఆఫ్ ప్రొసీజర్ విధానం శిక్షణ కార్యక్రమాలు స్టాక్ యార్డులలో ఇసుక లభ్యత, మానవ వనరులు సిద్ధం చేయడం మాన్యువల్ సెమీ మేకనైజ్డ్ గా ఓపెన్ రీచ్ లలో ఇసుక లభ్యత వంటి ప్రక్రియలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ బుధవారం నుండి పూర్తిస్థాయిలో భవన నిర్మాణ రంగాలకు అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు సర్వసన్నద్ధం కావాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ఓపెన్ రీచ్ లలో ఇసుక పూర్తిస్థాయిలో తవ్వకాల నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నదులలో నీటి ప్రవాహం తగ్గే అవకాశం ఉన్నచోట్ల స్టాక్ యార్డులను ఓపెన్ రీచ్ లను అందుబాటులోకి తేవాలని సూచించారు. జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు ఉచిత ఇసుక నిర్వహణ విధానాన్ని పగడ్బందీగా జిల్లా స్థాయి ఇసుక కమిటీ పరివేక్షణలో నిర్వహించాలని ఆదేశించారు. మొబైల్ అప్లికేషన్ వాహనాల కేటాయింపు, ఆఫ్ లైన్ కేటాయింపులు సమగ్రంగా చేపడుతూ వాహనాల కేటాయింపులో మరియు ఇసుక లోడింగ్ తరలింపులో ఎటువంటి జాప్యాలకు ఆస్కారం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వినియోగదారుల లోకేషన్లో క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్ పేమెంట్లు, పిఓఎస్ ప్రింటింగ్, ఆఫ్ లైన్ అండ్ ఆన్లైన్ బుకింగ్ సమగ్రంగా చేపట్టాలన్నారు. బల్క్ ఇసుక కేటాయింపులపై జిల్లా జాయింట్ కలెక్టర్లు అప్రూవల్ పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. రోజువారి సప్లై కనుగుణంగా డిమాండ్ ఉండేలా బుకింగ్ పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలన్నారు. నీటి ప్రవాహం తగ్గిన పిదప త్వరలో ప్రారంభించే రీచులకు సంబంధించి బోట్ మెన్ సొసైటీలు ఏజెన్సీలను నియమించుకోవాలని సూచించారు. భవన నిర్మాణ రంగానికి ఎటువంటి కొరత లేకుండా ఉచిత ఇసుక నిర్వహణ విధానం ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఇసుక రీచులలో నీటి ప్రవాహం ఉందని త్వరలో తగ్గుతుందని ఈ లోపుగా ఈ ఇసుక ర్యాంపులు తదితర ఏర్పాట్లను చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి అశోక్ కుమార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పనితీరుతో ఆకట్టుకుంటున్న "మహిళా రక్షక్ టీం"

జిల్లాలో మహిళల రక్షణకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ.. మహిళలకు అండగా ఉంటున్న "మహిళా రక్షక్ టీం" మొన్న ఇన్స్టాగ్రామ్ పరిచయంతో ఇంట్లో చెప్పకుండా పారిపోయి వచ్చిన మైనర్ బాలికలను,రైల్వే స్టేషన్లో ఆపదలో ఉన్న మహిళను ఆకతాయి నుంచి కాపాడిన మహిళా రక్షక్... ఆర్టీసీ కాంప్లెక్స్ సమయం: రాత్రి 12 గంటల 15 నిమిషాలు

MAHILA RAKSHAK
మహిళా రక్షక్
శ్రీకన్య కంఫర్ట్
Srikanya Comfort

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : ఇద్దరు మైనర్ బాలికలు ఇన్స్టాగ్రామ్ లో పరిచయమైన ఒక మైనర్ బాలుడుతో ఇంట్లో చెప్పకుండా రెండు రోజులుగా కనిపించకుండా, రాజమహేంద్రవరం ఆర్టీసీ నందు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా, పెట్రోలింగ్ లో ఉన్న మహిళా రక్షక్ టీం వారిని గుర్తించి, ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ కు సదరు మైనర్ బాలికల తల్లిదండ్రులను పిలిపించి, బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు క్షేమంగా అప్ప చెప్పడం జరిగింది.

రైల్వే స్టేషన్ సమయం రాత్రి 01 గంట 20 నిమిషాలు : అర్ధరాత్రి రైల్వే స్టేషన్ లో ఒంటరిగా ఉన్న మహిళను ఒక ఆకతాయి టీజ్ చేయగా సదరు మహిళ కేకలు వేయగా, అక్కడే పెట్రోలింగ్ లో ఉన్న మహిళ రక్షక్ టీం సదరు వ్యక్తిని అదుపులోనికి తీసుకొని టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తీసుకుని వెళ్లి వార్నింగ్ ఇవ్వడం జరిగినది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ ప్రారంభించిన కొన్ని రోజుల్లోనే గుడ్ అండ్ ఎఫెక్టివ్ వర్క్ చేస్తూ, మహిళలకు అండగా ఉంటూ అందరి మన్ననలను పొందుతున్న తూర్పుగోదావరి జిల్లా మహిళా రక్షక్ టీం ను ప్రత్యేకంగా అభినందించినారు.

విద్యా బాలమందిర్‌లో అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు

కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్: డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో మాజీ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త ఎ పి జె అబ్దుల్ కలాం 93 వ జయంతి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అనురాధ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆమె మాట్లాడుతూ కలాం తమిళనాడులోని రామేశ్వరం పుట్టారు. చెన్నై లో మద్రాసు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టా పొందారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో లో ఏరోస్పేస్ ఇంజనీరిగా పనిచేసారు " భారతదేశపు మిస్సైల్ మ్యాన్" పేరుగాంచారు. కలామ్ ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతిక అభివృద్ధికి కృషి చేశారు. ఫ్రోఖ్రాన్ అణు పరీక్షల్లో కిలకమైన పాత్ర పోషించారు. 2002 సంవత్సరంలో భారత పదకొండవ రాష్ట్రపతిగా ఎన్నికయ్యి తనదైన ముద్రతో చక్కని పరిపాలన అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, శ్రీనివాసరావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే

కఠిన చర్యలు

లబ్ధిదారులు వాహనంతో సరైన పత్రాలు కలిగి ఉండాలి ఎటపాక సిఐ కన్నపరాజు , ఎస్సై పార్థసారథి

ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : మండల పరిధిలోని గుండాల గ్రామంలోని ఇసుక స్టాక్ పాయింట్ నుండి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎటపాక సిఐ కన్నపరాజు , ఎస్సై పార్థసారథి హెచ్చరించారు. గుండాల ఇసుక స్టాక్ పాయింట్ వద్ద మంగళవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు , ఎస్సై పార్థసారథి తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతటివారైనా ఇసుక అక్రమంగా రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తుందని , ఇసుక కావాల్సిన లబ్ధిదారులు ఆన్ లైన్ లో నమోదు చేసుకొని ఇసుక రవాణా చేసుకోవచ్చని అన్నారు. లబ్ధిదారులు ఇసుక రవాణా చేసే సందర్భంలో తప్పనిసరిగా వాహనంతో పాటు సరైన పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాపిరాజు, వీఆర్వో మారయ్య , రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డి.ఎమ్

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : అమలాపురం ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణీకులకు అందిస్తున్న సేవలపై 17వ తేదీ గురువారం డయల్ యువర్ డి ఎమ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అమలాపురం డిపో మేనేజర్ చల్లా. సత్యనారాయణ మూర్తి తెలియజేశారు.

ఉదయం 11:00 నుండి 12:00 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రయాణికులు తమ సలహాలు సూచనలను 9581932678 సెల్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని ఆయన తెలిపారు అమలాపురం డిపో పరిధిలోని ప్రయాణికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దివ్యాంగుల సమక్షంలో మోటూరి పరమేశ్వరి జన్మదిన వేడుకలు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం చిందాడగరువు ఎంపీటీసీ సభ్యులు మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు ద్వితీయ కుమార్తె మోటూరి పరమేశ్వరి పుట్టినరోజు సందర్భంగా అమలాపురం ఏరియా హాస్పిటల్‌లో ముప్పై మందికి దివ్యాంగులకు అలాగే అమలాపురం పట్టణంలో 70మందికి యాచకులకు వృద్ధులకు అనాధలకు భిక్షగాళ్లకు అన్నదాన ఆహార భోజన పొట్లాలు పంచి పెట్టడం జరిగింది.నిత్యం ప్రజాసేవలో ఉంటూ ఆపద లో ఉన్నవారికి అండగా నిలిచే మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు దంపతులు తమ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా పలు సేవ కార్యక్రమాలు చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

పంటలకు ఎరువులను అధికంగా వాడటం వలన

అనర్థాలు ఎదురవుతాయి

అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్: పంటలకు ఎరువులను అధికంగా వాడటం వలన అనర్థాలు ఎదురవుతాయని కోనసీమ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు అన్నారు. అంబాజీపేట మండలంలోని ముక్కామల, కముజువారి లంకలో మంగళవారం నిర్వ హించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోస్ పాల్గొన్నారు. పంటలకు ఎరువులను అధికంగా వాడడం వలన పురుగు తెగులు వస్తుందని అన్నారు. రైతులందరూ నత్రజని ఎరువులను తగ్గించు వాడాలని సూచించారు. అదేవిధంగా పంట సాగుపై రైతులకు ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సిహెచ్ది విజయకుమార్, ఎస్.జే.వి రామ్మోహన్ రావు, గంటి కుర్మారావు, పిల్ల ఏసు, బొక్క శ్రీనివాసరావు, సుంకర చిన బాలయోగి, ఏఈఓ దుర్గా రావు, జిల్లా వనరుల అధికారి మనోహర్‌రావు, హెచ్ఈఓ వెంకటేశ్వరరావు, కముజువారి లంక గ్రామ సర్పంచ్ సరస్వతుల సుబ్రహ్మణ్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జ్‌గా అచ్చెన్నాయుడు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షులు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నియమితులైన సందర్భంగా మీకు మా శుభా అభినందనలు శుభాకాంక్షలు.. మీ అతిద్యంలో మా జిల్లా అభివృద్ధికి మీరు.. మా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రధాత అమలాపురం నియోజకవర్గం శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు మరియు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ . మరియు మెట్ల రమణ బాబు సమిష్టి కృషి తో మా నియోజకవర్గా నికి అధిక నిధులు తో మా అమలాపురం నియోజకవర్గం అభివృద్ధి పదం లో దూసుకుపోవాలి అని మా నియోజకవర్గం ప్రజలు అకాక్ష నెరవేర్చటంలో సఫలీ కృతం అవుతారు అని.ఆశీస్తూ. మీ. దెందుకూరి సత్తిబాబురాజు అల్లవరం మండల పార్టీ అధ్యక్షులు అమలాపురం నియోజకవర్గం.

అమలాపురంలో థియేటర్ వద్ద జూ.యన్.టి.ఆర్ ఫ్యాన్స్ సందడి

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా 16 రోజుల కలెక్షన్లలో 500 కోట్లతోముందుకు దూసుకుపోతున్న దేవర. మూవీ ఈ సందర్భంగా,సినీ హీరో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్‌ను అభినందించి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ రాయుడు బాబ్జి. జూనియర్ ఎన్టీఆర్ దేవర సినిమా, 16 రోజులకే ప్రపంచ వ్యాప్తంగా, 500 కోట్ల క్రాస్ వసూలు చేసినందుకు,అమలాపురంలో కోటి 7లక్షలు వసూలు చేసిన సందర్భంగా, రాయుడు బాబ్జి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు. దేవర సినిమా ఈ విధంగా కలెక్షన్లతో ముందుకు దూసుకు వెళ్తున్నందుకు, సంతోషాన్ని వ్యక్తం చేసిన స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్ అసోసియేషన్ కన్వీనర్ రాయుడు బాబ్జి ఆధ్వర్యంలో కేకును కట్ చేసి బాణా సంచి కాల్చి సంబరాలు చేసుకున్న ఎన్టీఆర్ ఫాన్స్ అనంతరం వెయ్యమందికి పైగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించిన అమలాపురం ఎన్టీఆర్ అభిమానులు. దేవర చిత్రం అమలా పురంలో ఒక కోటి ఏడు లక్షలు 16 రోజులకి వసూలు చేయటం సరి కొత్త రికార్డు అని రాయుడు బాబ్జి తెలియజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న మెట్ల సత్య

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్: అమలాపురం పట్టణం, శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవం 34వ. వార్షికోత్సవం, కల్వకొలనువీధి, శ్రీ వేపచెట్టు కనకదుర్గ ఆలయంనకు అన్నప్రసాద కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారి దివ్య దర్శనం చేసుకొని ప్రసాదం స్వీకరించి కమిటీ సభ్యులు బోణం శ్రీనివాసశ్రీరంగం, ఏడిద శ్రీను లను అభినందించిన, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు తనయుడు మెట్ల సత్య. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నల్లా మల్లిబాబు, పట్టణ కార్యదర్శి నల్లా సుబ్బారావు, ది. అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్తిబాబు, శ్రీను గంధం తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వాసంశెట్టి సత్యం

రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ : రామచంద్రపురం రూరల్ తాళ్ల పాలెం గ్రామపంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సుమారు ఒక కోటి 29 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు గోకులాలు ఇతర అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం శంకుస్థాపనలు చేశారు. అడపా వారి సావరం నుండి తోగరు వారి సావరం వరకు సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృ ద్ధి అధికారిని పద్మజ్యోతి, పంచాయతీరాజ్ డిఇ చింతా భూషణ్ ప్రసాద్, ఏ ఏసురత్నం, వనిమిరెడ్డి పకీర్, తొగరు సురేష్, విష్ణుమూర్తి, తాళ్ల పొలం టిడిపి నాయకుడు వనుంరాజు, ఆంజనేయులు సర్పంచ్ అయ్యల రాంబాబు నున్న చిట్టిబాబు గంగన్న మేడిశెట్టి భాస్కరరావు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ : గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు ఆయన మంగళవారం మండలంలోని ఉచ్చిలి, వసంతవాడ, తాడిపూడి, కట్టుంగ, ఆత్రేయపురం గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో సత్యానందరావు పాల్గొనారు. ఆత్రేయపురం గ్రామం కుమ్మరగూడెంలో రూ.18 లక్షలతో అలాగే పెదపేటలో రూ.5 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఉచ్చిలి గ్రామం జంగాలపేటలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న, వసంతవాడ గ్రామం ఎస్ సి కాలనీలో రూ.17 లక్షల తో సిమెంట్ రోడ్డు, డ్రెయిన్‌కు శంకుస్థాపన చేశారు. తాడిపూడి గ్రామంలో శెట్టిబలిజ ఏరియాలో రూ.30 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, డ్రెయిన్‌కు శంకుస్థాపన చేశార. అలాగే కట్టుంగ గ్రామంలో రూ.20 లక్షలతో వాటర్ ట్యాంకు వద్ద నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాధం, కంఠంశెట్టి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, జెడ్‌పిటిసి సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీజే అబ్దుల్ కలాం

జయంతి సందర్భంగా నివాళులు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : మాజీ భారత రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక గడియారస్తంభం సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత అణు పితామహుడుగా మన్ననలు అందుకున్న అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం జిల్లా ధనుష్కోడిలో జన్మించారు. చిన్నతనంలో పేపర్ బాయ్‌గా జీవితం ప్రారంభించిన ఆయన విద్య మీద ఉన్న మక్కువతో అంచెలంచెలుగా ఎదిగి భారత అణు పితామహుడు "మిస్సైల్ మాన్"గా వెలుగొందారు. ఆయన జన్మించిన అక్టోబర్ 15వ తారీఖు ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోకా వెంకట సుబ్బారావు, అరిగెల తేజ వెంకటేష్, ఎండి బషీర్, హుస్సేన్, డాక్టర్ రామకృష్ణ, ఫిరోజ్, కరీముల్లా బాబా, షరీఫ్, నవత అలీ, షఫీ, రఫీ, సాదఖ్ అలీ, వర్రె సూరిబాబు, నాయుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

గ్రామ స్వరాజ్యంతోనే

దేశానికి సౌభాగ్యం: ఎంఎల్‌ఏ గిడ్డి

అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ : గ్రామ స్వరాజ్యంతోనే దేశానికి సౌభాగ్యమని మహాత్మా గాంధీ మాటలను నిజం చేసే దిశగా కూటమి ప్రభుత్వం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అడుగులు వేస్తున్నారని పి.గన్నవరం ఎంఎల్‌ఏ గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. పల్లె పండగలో భాగంగా మంగళవారం అంబాజీపేట మండల పరిధిలో వాకలగరువు, తొండవరం, నందంపూడి, మాచవరం, కె.పెదపూడి, చిరుతపుడ, ఇసుకపూడి గ్రామాల్లో 32 సిసి రోడ్లకు రూ.కోటి 56 లక్షలు ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సిసి రోడ్ల శంకుస్థాపనల సమయంలో పరిశీలిస్తే డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ ఆశయాలను నీరు కారుస్తూ దీర్ఘకాలిక రోడ్లు నోచుకోని ప్రాంతాలను విస్మరించి గ్రామాలలో బలమైన కూటమి నాయకుల ప్రయోజనాల కనుగుణంగా సిసి రోడ్లు నిర్మిస్తున్నారని కూటమి శ్రేణుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా ఉపాధ హామీ నిధులు రూ.కోట్ల వ్యయంతో సిసి రోడ్లు, డ్రెయిన్‌లు, తాగునీరు, వంటి మౌలిక వసతుల కల్పన పై దష్టి సారించడంతో గ్రామాలలో బలమైన కూటమి నాయకులు దీర్ఘ కాలంగా అభివద్ధికి నోచుకోని శివారు ప్రాంతాలను విస్మరించి వారి ప్రయోజనాలు కనుగుణంగా అగ్రవర్ణాల ప్రాంతాలలో అభివద్ధి పనులు మళ్లించుకున్న తీరు కూటమి నాయకులలో కుమ్ములాటలకు దారితీస్తున్నాయి.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే దిశగా ఉల్లాస్

జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్

Dr.B.R.AMBEDKAR KONASEEM...
ADMIN1
Nodal Officer GSWS Konaseema
PD, Konaseema Dist
P.Posayya
Participants (10)

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : నిరక్షరాస్యులలో ఆర్థిక, డిజిటల్, ఫంక్షనల్ అక్షరాస్యతను పెంపొందించే దిశగా ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆర్థిక డిజిటల్,ఫంక్షనల్ అక్షరాస్యత పేరిట ఉల్లాస్ కార్యక్రమం నిర్వహణ విధివిధానా లపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారులకు దిశా నిర్దే శం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన స్వయం సహాయక సంఘ నిరక్షరాస్య మహిళలు, పాఠశాలలో పనిచేసే ఆయాలు, వంటపనిచేసేవారు, హెల్పర్లు, నైట్ వాచ్మెన్లు అంగన్వాడీ ఆయాలు అందరికీ ఆర్థిక ఫంక్షనల్ డిజిటల్ అక్షరాస్యతను నేర్పించే దిశగా ఉల్లాస్ కార్యక్ర మాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా 7,128 మందినీ లక్ష్యంగా నిర్దేశించినట్లు ఆయన పేర్కొన్నారు .జిల్లావ్యాప్తంగా తక్కువ అక్షరాస్యత కలిగిన 9 మండలాలైన ఆలమూరు, కపిలేశ్వరపురం, కాట్రేనికోన ఆత్రేయపురం, రావులపా లెం రాయవరం, ఐ పోలవరం, కే గంగవరం మండపేట మండలాలలో నిరక్షరాస్యులను ఎంపిక చేసి అక్షరాస్యులుగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మండలాలలో నిరక్షరాస్యులను , నిర్క్షరాస్యులకు పాఠాలు బోధించే వాలంటరీ టీచర్లను.. కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, వీఏవోలు ద్వారా ఎంపిక చేయాలని ఆయన స్పష్టం చేశారు.వాలంటరీ టీచర్లను, నిరక్షరాస్యు లను 1: 10 నిష్పత్తిలో మ్యాపింగ్ చేసి వారి వివరాలను ఈ నెల 16 నుండి 24వ తేదీ వరకు ఉల్లాస యాప్ లో అప్డేట్ చేయాలని ఆయన సూచించారు. అక్టోబర్ 25న రాష్ట్రస్థాయిలో జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్స్ కు, అక్టోబర్ 29న జిల్లాస్థాయిలో మండల స్థాయి రిసోర్స్ పర్సన్స్ కు , నవంబర్ 2న మండల స్థాయిలో వాలంటరీ టీచర్లు,విఓఏ,క్లస్టర్ కోఆర్డినేటర్ల కు కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలనే అంశంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు ఆరు నెలల కాల వ్యవధిలో 200 గంటలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. నవంబర్ 5 నుండి 2025 మార్చి 15 వరకు తరగతులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. తదుపరి మార్చి నెలలో పరీక్షలు నిర్వహించి ధ్రువపత్రాలను పంపిణీ చేస్తారన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, పాఠశాల విద్య అధికారులు సంబంధిత మండలాలలో వారి పరిధిలోని నిరక్షరాస్యులను గుర్తించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడానికి అణువుగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యా అధికారి పి పోసయ్య, డిఆర్డిఏ పిడి డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, డీఈవో ఎం కమల కుమారి, డి ఐ పి ఆర్ ఓ కె లక్ష్మీనారా యణ డిపిఓ శాంతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

ప్రజలు ప్రాణాలను కాపాడే దేవాలయం పిఎచ్‌సికి స్థలం దానం

స్థలధాత ముల్లిపూడి రామకృష్ణ

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్: మండలం,లొల్ల గ్రామంలో ముళ్ళపూడి రామకృష్ణ వ్యక్తి దేవుడు తరువాత దైవ సమాన వ్యక్తి డాక్టర్ అని,అందుకే రాయవరం చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు మనకు కంటికి కనిపించే దేవుడు డాక్టర్ వృత్తి ద్వారా సేవ అందించాలనే తపనతో తన సొంత భూమి 9 సెంట్ల స్థలాన్ని లొల్ల గ్రామంలో పీ హెచ్ సి (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) నిర్మాణం కోసం ఉచితంగా ఇవ్వడం జరిగింది.అంతే కాకుండా వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ పరిధి నాయకులు మరియు లొల్ల గ్రామ సర్పంచ్,కోనసీమ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు చాట్రాతి జానకి రాంబాబు కలిసి పంచాయతీ తీర్మానం చెయ్యడం జరిగింది.అయితే పి ఎచ్ సి కి అవసరమైన అన్ని చర్యలు తీసుకొవాలని మండపేట నియోజవర్గం శాసనసభ్యులు అయిన వేగుళ్ళ జోగేశ్వరరావు ని కలిసిన వెంటనే అయన ఈ విషయం పై స్పందించి ఆనందం వ్యక్తం చేయడమే కాకుండా అభినందనలు తెలియజేసారు. పీ హెచ్ సి ఏర్పాటుకి అనుకూలంగా స్పందించి, ప్రభుత్వం తరుపున ఎటువంటి అదేశాలు ఇవ్వాలో అలానే నిర్మాణం చేయడానికి నిధులు కూడా సమాకురేలా తమవంతు కృషి చేస్తానని అన్నారు.విజయవాడ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వారధి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వినతిపత్రం ద్వారా సత్వరం నిర్మాణం చేపట్టాలని కోరుతూ, సంబంధితపత్రాలను సమర్పించార్నుఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి స్థల దాతకు ధన్యవాదములు తెలిపారు.

పంట కాలువలోకి దూసుకెళ్లిన ప్రయాణికుల బస్సు

రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలంలోని ఎర్రపోతవరం వంతెన దగ్గర మేఘన ట్రావెల్స్ బస్సు పంట కాలువలోకి దూసుకువెళ్ళింది. ద్వారకా తిరుమల నుండి భక్తులతో యానం వైపు వెళుతుండగా మంగళవారం ఉదయం నాలుగు గంటలకు ఈ ప్రమాదం జరిగింది. బస్సు పంట కాలువలోకి దూసుకెళ్లిన అక్కడ ఒక చెట్టు అడ్డుపడటంతో పెను ప్రమాదం తప్పింది. తెల్లవారుజామున జరిగిన ఈ సంఘటనలో డ్రైవరు,ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు. బస్సును సురక్షితంగా బయటకు లాగారు. ఊహించని ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ప్రాజెక్ట్ ఆఫీసర్ టీచర్ అయిన వేళ

జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఐటిడిఎ పి ఓ.

చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్: చింతూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనికి నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడం ఇందులో భాగంగా కొద్దిసేపు టీచర్ గా విద్యార్థులకు పాఠాలు బోధించి ప్రశ్నలు అడిగి సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించి తన పెన్ను బహుమతిగా ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు క్రికెట్ కిట్ ఇస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలకృష్ణ, ఉపాధ్యాయులు రమేష్, సుబ్బయ్య, పెన్టమ్మ, భద్రయ్య, రత్తయ్య, రాజు, నాగరాజు , జయ, మహాలక్ష్మి, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పండువారిగూడెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ పాయం దేవి హాజరు - పొలం పిలుస్తోంది వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ : వ్యవసాయ అధికా రులు , శాస్త్రవేత్తలు సలహాలను పాటించడం ద్వారా రైతులు సాగు వ్యయం తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని గొమ్ముకొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి , ఎటపాక మండల అగ్రికల్చర్ అధికారి వై.రాబిన్ సుదర్శన్ అన్నారు. ఎటపాక మండల పరిధిలోని గొమ్ముకొత్తగూడెం పంచాయతీలోని పండువారిగూడెంలో " పొలంబడి " కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసి పాయం దేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు " పొలం పిలుస్తుంది " వాల్ పోస్టర్లను ఎంపిటిసి పాయం దేవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు, విఏఏలు జి సుమంత్ , పిఎస్ శ్రీనివాస్ దొర , ఎస్ రవితేజ , రైతులు పాల్గొన్నారు.

పల్లె పండుగ కార్యక్రమం ప్రారంభం

చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ గ్రామ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా చింతూరు మండలం చింతూరు గ్రామ పంచాయతీ పరిధిలో నిమ్మలగూడెం గ్రామంలో, చిడుమూరు గ్రామ పంచాయతీ పరిధిలో నరసింహపురం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 19 లక్షల 50 వేల రూపాయల నిధులతో చెరువుల నిర్మాణం కొరకు ఈ రోజు పనులు ప్రారంభించడం జరిగింది. నిమ్మాలగూడెం లో ఇన్చార్జ్ ఎంపీడీవో జి మోహన్ కొబ్బరికాయ కొట్టి పనిని ప్రారంభించారు చింతూరు మండల ఏపీవో శ్యామ్ బాబు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పని పూర్తి చెయ్యాలని ఉపాధి హామీ లబ్ధిదారులకు సూచించారు. రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి శిరీష దేవి ఉదయ భాస్కర్ గారి ఆదేశాలు మేరకు చింతూరు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు డి.వీ.ఎస్.ఎన్ రమణ రెడ్డి(చిట్టిబాబు),జన సేన మండల అధ్యక్షుడు మడివి రాజు, కూటమి నాయకులు సురేష్ చౌదరి, పొదిలా రామరావు, సయ్యద్ ఆసీఫ్,ముత్యాల శ్రీరామ్, మాజీ సర్పంచ్ సొడి శ్రీనివాస్, కుంజా బాలకృష్ణ, పీసం దూలయ్య, ముర్రం రాఘవయ్య, ముచ్చిక మల్లయ్య, ముచ్చిక, రాజయ్య, సిబ్బంది, నిమ్మలగూడెం , నరసింహపురం గ్రామ ప్రజలు తదితరలు పాల్గొన్నారు.

ఎటపాక సచివాలయానికి

రూ.2 లక్షల విలువైన ట్రాక్టర్ ట్రక్ అందజేత

- జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ డా.జమాల్ ఖాన్ చేతుల మీదుగా

ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ : మండల కేంద్రంలోని సచివాలయానికి రూ.2 లక్షల విలువ చేసే ట్రాక్టర్ ట్రక్కును జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ , ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా.మహమ్మద్ జమాల్ ఖాన్ చేతుల మీదుగా మంగళవారం సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఇటీవల సచివాలయ పరిసర ప్రాంతాల్లో ట్రాక్టర్కు ట్రక్కు లేని కారణంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం ఇబ్బందిగా మారిందని, తమ సచివాలయానికి ఒక ట్రక్కును అందజేయాలని గతంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు డా.జమాల్ ఖాన్ను కోరగా ట్రక్కును కొనుగోలు చేసి సచి వాలయం సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా డా.జమాల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను ఆరోగ్యవంతంగా ఉండేలా చూసుకోవాలని, కేవలం ప్రభుత్వ అధికారులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా సహకరిస్తూ స్వచ్ఛభారత్ అనే మంచి కార్యక్రమానికి తన వంతు సహాయంగా ఈ ట్రక్కును అందజేయడం జరిగిందని అన్నారు. అందరి ఆరోగ్యమే మనందరి కర్తవ్యమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, సచివాలయ సెక్రటరీ పద్మావతి, జెకె సిటీ సభ్యులు జావేద్, జహెూర్, రాచూరి చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు

పంపిణీ చేసిన పాస్టర్.. సిపిఎం నాయకులు

కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని కూనవరం గ్రామంలో చేపల బజార్‌లోని విఆర్ పురం బీసీ కాలనీ పాస్టర్ యేసు రత్నం సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ. వి ఆర్ పురం సిపిఎం జిల్లా నాయకులు పూనం. సత్యనారాయణ, పాస్టర్ యేసు రత్నం, కూనవరం సీనియర్ నాయకులు నాగరాజు, తాలూరి శ్రీను, చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ వరదలకు సర్వం కోల్పోయిన చేపల బజార్ గ్రామస్తులకు వరదలకు చాలా ఇబ్బందులు పడ్డారని పనులు లేక కష్టాలు పడుతున్న వారిని చూసి వారికి చిన్న సహాయం చేయటంలో ఆనందంగా ఉందని వారు అన్నారు, కలిసికట్టుగా ఉండి శ్వాసత పరిష్కారానికి కలిసి పోరాడదాం అని ప్రభుత్వాలు ఎన్ని మారిన మన జీవితాలు మారమని పోరాటాలతో నే మనం సాధించుకోగలుగుతామని అందరూ కలిసికట్టుగా ఉండి పోరాడుదామ ని పోలవరానికి త్యాగం చేస్తున్న మనకు ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఏదైనా పోరాటాల ద్వారా సాధించుకోగలుగుతామని అన్నారు, పాస్టర్ యేసు రత్నం మాట్లాడుతూ వరదల సమయంలో మీరు పడ్డ బాధలు చూడలేమని అందుకే దేవుని ప్రేమను బట్టి ఈ చిన్న సహాయం చేస్తున్నానని దేవుని దయ వలన ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వచ్చింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో కూనవరం మండల సిపిఎం సీనియర్ నాయకులు షణ్ముఖరావు, విఆర్ పురం నాయకులు సిహెచ్ సుబ్బారావు తదితర నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా ఇసుక తొలుతున్న ట్రిప్పర్లు పట్టివేత

చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్: బిల్లులు లేకుండా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గోదావరి ఇసుక ను తరలిస్తున్న ట్రిప్పర్లను చింతూరు వద్ద పోలీసులు నిలిపివేసి రెవెన్యూ అధికారులకు అప్పచెప్పారు. ఈ ఘటన చింతూరులో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎటపాక మండలం గుండాలలో ఉన్న ఇసుక గుట్టల వద్ద నుంచి, కాకినాడ ప్రాంతానికి గత పది రోజులుగా టిప్పర్లు ఇసుకను తరలిస్తున్నాయి. ఇసుక తరలింపులో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు వచ్చినా దానిపై పెద్దగా ఎవరు దృష్టి సారించలేదు. చింతూరు పోలీసులకు వచ్చిన పక్కా సమాచారంతో మంగళవారం ఉదయం టిప్పర్లను ఆపి బిల్లులను తనిఖీ చేయగా, పది టిప్పర్లకు గాను రెండు టిప్పర్లకు మాత్రమే సరైన బిల్లులు ఉండటం తో టిప్పర్లను నిలిపివేశారు. వాహనాలను తనిఖీ చేసిన తర్వాత, నిబంధనల ప్రకారం 8 ట్రిప్పుర్లకు జరిమానా విధిస్తామని తాసిల్దార్ తెలిపారు. ఈ విధంగా అక్రమ రవాణాలకు ఎవరు పాల్పడినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్సై రమేష్, విఆర్ఓ రామచంద్రం తదితరులు ఉన్నారు

వర్షాల వేళ ..

కంట్రోల్ రూంలు ఏర్పాటు

కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రానున్న ఐదు రోజులు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు భారీ వర్షాలు, వరదలు సంభవించవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో వర్షాల పట్ల జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో కాకినాడ కలెక్టరేట్లో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. వర్షాలు కారణంగా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ -1800 425-3077 కు సమాచారం అందించాలని తెలిపారు. అదేవిధంగా 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 15వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏ.దీపక్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ -9959151144, మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఎంఎస్. సందీప్ జూనియర్ అసిస్టెంట్-950 5185244, రాత్రి 8 గంటల నుండి మరుసటి రోజు ఉదయం ఏడు గంటల వరకు టి.సుశీల్ కుమార్ విఆర్వో-85 22086785 అందుబాటులో ఉంటారని , ఈనెల 16వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జె .రాజశేఖర్-99131 48180, మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు దుర్గ భవాని సీనియర్ అసిస్టెంట్ -9177217896, రాత్రి 8 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 7 గంటల వరకు ఏ. అప్పలనాయుడు జూనియర్ అసిస్టెంట్-6301109905 ఫోన్ నెంబర్ లలో అందుబాటులో ఉంటారన్నారు.

పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి

- గొమ్ముకొత్తగూడెం ఎంపిటిసి పాయం దేవి - గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ : పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని గొమ్ముకొత్తగూడెం ఎంపిటిసి పాయం దేవి అన్నారు. గొమ్ముకొత్తగూడెం పంచాయితీలోని పండువారిగూడెం, గొమ్ము కోయగూడెం గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో సుమారు 5 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె శంకుస్థాపన చేశారు. పల్లె పండుగ వారోత్సవాలు గొమ్ముకొత్తగూడెం పంచాయతీలో స్థానిక అధికారులు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ పాయం దేవి ముఖ్యఅతిథిగా హాజరై నూతన గేదెల షెడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పాయం దేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పల్లె పండగ వారోత్సవాలు నూతన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఈ పల్లె పండగ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి గ్రామంలోనూ తీర్మానం చేసిన పనులు సంక్రాంతిలోగా పూర్తి కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఏ మణికంఠ, వార్డ్ సభ్యులు పూసం నాగమణి, కౌలూరి ఈశ్వరయ్య, డిజిటల్ అసిస్టెంట్ కారం రమేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ జయలక్ష్మి , గజ్జల స్వాతి, వెటర్నరీ అసిస్టెంట్ కాకా రమేష్, సోయం ఉదయ్, నవీన్, పండా రమేష్, తెల్లం సీతమ్మ, గ్రామపెద్ద పోడియం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకునే వరకూ ఉద్యమం

వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి
ఏ.పి. గ్రామ, వార్డు వాలంటీర్స్ యూనియన్ - ప్రత్తిపాడు
CITU

ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్: వాలంటరీలను విధుల్లోకి తీసుకునే వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని మండల సిఐటియు ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు అన్నారు. సిఐటియు పిలుపు మేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద వాలంటీర్లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వాలంటీర్లను కొనసాగిస్తామని టిడిపి, జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 4 నెలలు పూర్తియినా నాడు వాలంటీర్లకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాలయాపన చేయడం దారుణమన్నారు.

తక్షణమే ఇచ్చిన హామీ మేరకు వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవడంతో పాటు, వారికి ఇస్తామన్నా రూ.10 వేల వేతనాన్ని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాజీనామా చేసిన వాలంటీర్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలన్నారు. రాజీనామా చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాబ్ ఛార్ట్ తక్షణమే అమలు చేయాలన్నారు. వాలంటీర్లకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. వాలంటీర్లను విధుల్లోకి తీసుకునే వరకూ ఉద్యమం ఆగదని, జిల్లా స్థాయిలో ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామని చెప్పారు.

వాలంటీర్లపై కక్ష చూపడం సమంజసం కాదని, వెంటనే వారికి ఇవ్వాల్సిన జీతాలు ఇచ్చి విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే ఉద్యమం తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు నానిపల్లి జాకబ్, మోరికుర్తి సతీష్‌కుమార్, ఎం.సత్తిబాబు, పి.భవాని, ఎ.దొర, ఎం.అనిత, కె.రాజేష్, ఎల్.నాగమణి పాల్గొన్నారు.

నూతన డ్రైనేజీల్ని ఏర్పాటు చేస్తున్న సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రటరీ

కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని టేకులబోరు గ్రామంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ హేమంత్ కుమార్, కూనవరం పంచాయతీ సెక్రెటరీ సురేష్ ఆధ్వర్యంలో ఈరోజు నూతన డ్రైనేజీలను జెసిబి సాయంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

దివ్యాంగులకు

అండగా కూటమి ప్రభుత్వం

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని దివ్యాంగులు అందరికీ ఎన్.డి.ఏ. ఓటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుకుల సత్యప్రభ భరోసా ఇచ్చారు. వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కేంద్ర సామాజిక న్యాయం సాధికారత సంస్థ, ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చ రింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం ప్రత్తిపాడులోని లయన్స్ క్లబ్ భవనంలో విభిన్న ప్రతిభావంతులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్దిదార దివ్యాంగులు సుమారు 145 మందికి రూ. 26,00,000 విలువ చేసే ట్రై సైకిల్స్, బ్యాటరీ ఆపరేటడ్ మోటార్ సైకిల్ విత్ బాక్స్ తదితర వివిధ రకాల ఇతర ఉపకరణాలను ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే సత్యప్రభ పంపిణీ జేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. నిత్యం దివ్యాంగులకు సహాయపడే వివిధ రకాల ఉపకరణాల పంపిణీ చేసిన ఇంతటి అద్భుతమైన కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని, దివ్యాంగులకు రాష్ట్రంలోని ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఇకపై కూడా తప్పకుండా అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహం (బుజ్జి), శంఖవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బుద్ది రామారావు, ఎన్.డి.ఏ. శ్రేణులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలూ పాల్గొన్నారు.

చామకూరి మరియు ఉప్పులూరి వారి రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న బత్తుల

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రాజు గారి కల్యాణమండపం నందు అంగరంగ వైభవంగా జరిగిన చామకూరి మరియు ఉప్పులూరి వారి రిసెప్షన్ వేడుకలో జనసేన పార్టీ మాసేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని నూతన వధూవరులు నాగదేవేంద్ర – కృష్ణ ప్రియాంక లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోముకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీరుకొండ

కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజుకు భారతీయ జనతాపార్టీ రాజానగరం నియోజకవర్గ కన్వీన నీరుకొండ వీరన్నచౌదరి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళ వారం సోము వీర్రాజు జన్మదినన్ని పురస్కరించుకొని భాజపా రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి సోమును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా నీరు కొండ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి సామాన్య కార్యకర్త నుండి పార్టీకి అంకితభావంతో పని చేస్తూ అంచలం చలుగా ఎదుగుతూ భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులుగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.

స్వర్ణాంధ్ర ఆధ్వర్యంలో

గొడుగులు పంపిణీ

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: లబ్ధిదారులకు అవసరమైన సేవలందించడంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ శైలి ఎప్పుడు ప్రత్యేకంగా ఉంటుందని నిర్వాహకులు రాంబాబు అన్నారు. మంగళ వారం మధ్యాహ్నం భోజనానంతరం వర్షం వల్ల ఇబ్బందులు పడుతున్న వృద్ధులకు, దుస్తులు, గొడుగులను అందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం లబ్ధిదారులకు కాళ్లకు చెప్పులు, కట్టుకునే బట్టలు, కప్పుకునే దుప్పట్లు, చేతి కర్రలు, చేతి సంచులు, చేతి ఖర్చులకి నగదు, వైద్య సదుపాయం, వాకర్లు, వీల్ చైర్లతో పాటు, వికలాంగులకు మూడు చక్రాల రిక్షాలు, కాస్మెటిక్స్ మరియు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర మేనేజర్ వై.హరికృష్ణ, దివ్య ,మీరా కుమారి, రాణి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దాళ్వా పంటకు అపరాలైన మినుములు,పెసర్లు మంజూరు చేయాలి

- మండల వ్యవసాయశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించిన ఆదివాసి రైతులు, ఆదివాసి జేఏసీ నాయకులు

దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్: రెండో పంట అయిన దాళ్వా పంటకు అపరాలైన మినుములు, పెసర్లు మంజూరు చేయాలని దేవీ పట్నం మండల వ్యవసాయ శాఖ అధికారిని ప్రశాంతి కి రైతుల సమక్షంలో వినతిపత్రం ఇచ్చామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం, దేవీ పట్నం మండల పరిధిలోని శరభ వరంలోని రైతు మిత్ర కార్యాలయంలో దేవీ పట్నం మండల వ్యవసాయ శాఖ అధికారిని ప్రశాంతి కి రెండో పంటలైన దాళ్వా పంటకు అపరాలైన మినుములు,పెసర్లు సుమారు రెండు వేల ఐదు వందల ఎకరాలకు నూతనంగా మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ప్రచార కార్యదర్శి,మాజీ ఆదర్శ రైతు జాన్నల శ్రీనివాసు కుమార్,వార్డ్ మెంబర్ చిక్కాల బూరయ్య,వార్డ్ మెంబర్ తెల్లం చిన్నాలమ్మ,వార్డ్ మెంబర్ కేతమల వెంకన్న బాబు,వార్డ్ మెంబర్ కొమరం నాగ బాబు దొర,తుర్రం తాతాజీ దొర,వార్డ్ మెంబర్ కలుం వెంకన్న దొర,కారం బాపన్న దొర,తెల్లం సోమన్న దొర,తుర్రం శివ శంకర్ దొర,కుంజం రోహిణి,శారపు పార్వతి మొదలైన పాల్గొన్నరన్నారు.

సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

ప్రపంచ చేతి పరిశుభ్రత దినోత్సవం

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రపంచ చేతి పరిశుభ్రత దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిది :గా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు పాల్గొని విద్యార్థులు చేతులు శుభ్రత ఎలా పాటించాలో తెలియజేశారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని మనం ఆరోగ్యంగా ఉండాలంటే ముందు మన చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన అవసరం ఉందని, చేతులు శుభ్రంగా లేకపోతే దానికి ఉండే క్రిములు, బ్యాక్టీరియా, వైరస్లు మనం తీసుకునే ఆహారం ద్వారా మన శరీరంలో ప్రవేశిస్తాయని, దీని కారణంగా తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలియజేశారు. చేతులు శుభ్రం చేసుకోవడంలో ప్రాముఖ్యత చెప్పడానికి ప్రపంచ చేతి పరిశుభ్రత దినోత్సవాన్ని పాటిస్తున్నారని చేతులు కడుక్కోవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.వీరభద్రరావు, ఉపాధ్యాయులు కె. సతీష్ బాబు, వైద్యాధికారి ఎన్. రాజు, డాక్టర్ ఏ.వి.కె చైతన్య, ఎం.ఎల్. హెచ్.పి లు, సూపర్వైజర్లు, ఆశాలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సార్వా వరి తెగుళ్లుపై రైతులకు అవగాహన

-ఎస్ మాధవరావు

కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ : మండలంలోని బుచ్చింపేట జగన్నాధపురం గ్రామాల్లో సార్వా వరిపంటలో తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించినట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్ మాధవరావు తెలిపారు. మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా సార్వా వరిగింజలు పాలుపోసుకునే దశలో ఉన్నాయని, ఈ దశలో వరికి మానుపండు తెగులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. దీని నివారణకు ప్రోపి కొనజోల్ 1%ఎత్రీ / ా% ద్రావణాన్ని పిచికారీ చేసుకున్నట్లయితే తెగులును అరికట్టవచ్చు అన్నారు. ఇటీవల వర్షాలు ఉధృతి పెరిగితే మాగుడు తెగులు నివారణ కూడా ఈ మందు పనిచేస్తుందన్నారు. రాబోవు రబీ సీజన్లో ముందస్తుగా వరిపంట కోయడానికి వారం రోజుల ముందు పచ్చిరొట్ట విత్తనాలను జల్లు కోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్ మాధవరావు, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మానుకొండ శ్రీనివాస్, ఏ డిఏ మల్లికార్జునరావు, సర్పంచ్ నక్కా రాంబాబు, మాజీ సర్పంచ్ మట్ట పెద్ద వెంకటేశ్వర్లు,డిఆర్సిఏడిఏఎస్ జె రామలక్ష్మి, అగ్రి ల్యాబ్ వ్యవసాయ అధికారి రామతులసి, మండల వ్యవసాయాధికాణి గౌరీదేవి,విఏఏలు,అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వాంబే గృహాల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధికారులకు ఆదేశాలు జారీ

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: వాంబే గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఆదెమ్మ దిబ్బ వాంబే గృహాలను స్థానిక కూటమి నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీకవుతున్న శ్లాబ్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. మంచినీటి సౌకర్యం మెరుగుపరచాలన్నారు. మురుగునీరు సక్రమంగా పారేందుకు స్థానికంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఆదేశించారు. మంచినీటి కోసం అక్కడ ఉన్న మోటార్లు సక్రమంగా పని చేసేలా చూడాలన్నారు.

అలాగే ఆ ప్రాంతంలో చేపట్టిన సీసీ రోడ్లు, మేజర్ డ్రైనేజీ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలు తమకు విన్నవించిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపించడం జరుగుతుందన్నారు. స్థానిక నాయకులు, అధికారులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

రాజమహేంద్రి మహిళా కళాశాలలో

ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి నివాళులు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: మంగళ వారం ఉదయం స్థానిక రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాలలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మరియు ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్యలు కలిసి కళాశాల లైబ్రరీలో ఏర్పాటు చేసిన ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ మిస్సైల్ మెన్ అబ్దుల్ కలాంకు విద్యార్థులకు పాఠాలు చెప్పడం అంటే చాలా ఇష్టమని అలా పాటలు చెప్పడానికి ఒక విశ్వవిద్యాలయం నకు వెళ్లి అక్కడే కుప్ప కూలి పోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. డి. వీర వెంకట్రావు, ఎన్.ఎస్.ఎస్.క్లర్క్ కే. సుధారాణి, అధ్యాప కులు మీనాక్షి, సాయి కుమారి, శ్రావణి, విజయ కరుణ, లైబ్రేరియన్ విజయవేణి మరియు కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటే చుక్కలు చూస్తున్నాం మహాప్రభో....

- తాసిల్దార్‌తో మాట్లాడాలంటే నిలుచొవలసిందేనా?

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ తాసిల్దార్ కార్యాలయం లోపలికి వెళ్లాలంటే ప్రజలు, వివిధ శాఖల అధికారులు అనునిత్యం చుక్కలు చూస్తున్నాం మహాప్రభువు అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో మండలంలోని క్వారీల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఆరు కంకర లారీలను అధికారులు సీజ్ చేసి వాటిని ఎమ్మార్వో కార్యాలయంలోకి తరలించారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆరు లారీల కంకణం దిగుమతి చేసుకొని, లారీలకు పెనాల్టీలు వేసి పంపించారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో ప్రజలు కానీ సాటి ఉద్యోగులు కానీ లోపలికి వెళ్ళినప్పుడు కనీసం కుర్చీలు కూడా లేకపోవడంతో నిలబడే అయ్యవారితో మాట్లాడుతున్నారు. ఈ విషయం శాసనసభ్యుల దృష్టికి వెళ్లడంతో తూతూ మంత్రంగా రెండు కుర్చీలు మాత్రం వేశారు. ఏదేమైనా ప్రజలు తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటే అంతగా ఆసక్తి చూపడం లేదన్నది మాత్రం వాస్తవం. మరి అయ్యవారి తీరు మారుతుందో లేదో ఆయనకే ఎరుక.

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు

ఉచిత డీఎస్సీ శిక్షణకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ

- దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ అక్టోబర్ 21 - అక్టోబరు 22 నుంచి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవచ్చు - పరీక్ష నిర్వహించే తేదీ అక్టోబర్ 27 - ఇన్చార్జి జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సందీప్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులముల మరియు షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు డి.యస్.సి.పరీక్ష కొరకు ఉచిత భోజన మరియు వసతి సౌకర్యములతో కూడిన మూడు నెలల పాటు శిక్షణ పొందుటకు http://jnanabhumi.ap.gov.in ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తు నమోదు చేసుకొనుటకు తేది: 11.10.2024 నుండి తేది: 21.10.2024 వరకు అవకాశం కల్పించడ మైనదని ఇన్చార్జి జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి ఎమ్ సందీప్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిక్షణా తరగతులకు ఎస్.జి.టి.లకు ఇంటర్మీడియట్‌తో పాటు డైట్ సెట్ మరియు టెట్, స్కూల్ అసిస్టెంట్స్ కు డిగ్రీ గ్రాడ్యుయేషన్ మరియు బి.ఈడి మరియు టెట్ విద్యార్హతలు కలిగిన వారు అర్హులు అని పేర్కొన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం రూ. 2,50,000/-ల లోపు ఉండాలన్నారు. అభ్యర్థులనీ ఆన్లైన్ / ఆఫ్-లైన్ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడును. కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మీ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకొనుటకు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకొనవలసినదిగా కోరారు .

- ఆన్లైన్ దరఖాస్తు నమోదు గడువు : 21.10.2024 వరకు.
- హాల్ టికెట్స్ డౌన్ లోడింగ్ : 22.10.2024 నుండి 25.10.2024 వరకు.
- పరీక్ష తేది:27.10.2024.
- మెరిట్ లిస్ట్ ప్రకటన తేదీ: 28.10.2024.
- జిల్లాల వారీగా ఎంపికైన వారి లిస్టు ప్రకటన: 30.10.2024.
- కోచింగ్ సెంటర్ వారీగా అభ్యర్థుల ఎంపిక తేదీ: 03.11.2024.
- కోచింగ్ మొదలుపెట్టు తేదీ: 06.11.2024. ఇన్చార్జి జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సందీప్ ఒక ప్రకటనలో జారీ చేశారు.

నర్సరీ దిగ్గజం చంటియ్య ఇకలేరు

కడియం(తూర్పు గోదావరి జిల్లా) : శ్రీ సత్య దేవా నర్సరీ అధినేత, కడియం నర్సరీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ పుల్లా సత్యనారాయణ (చంటియ్య) (57) గుండెపోటుతో మృతి చెందారు. తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం కడియపు లంకలోని తన ఇంట్లోనే కన్ను మూశారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు పుల్లా పెద సత్యనారాయణ నర్సరీ రంగంలోనే కొనసాగుతున్నారు. చంటియ్య మృతికి సంతాపంగా కడియం మండలం లోని నర్సరీల్లో ఎగుమతులను నిలిపేశారు. ఆయన అంత్యక్రియలు కడియపులంకలో మంగళవారం నిర్వహించారు. చంటియ్య మృతి పట్ల రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, సత్యనారాయణమూర్తి తదితరులు సంతాపం తెలిపారు.

కొత్త కమిటీలు, నూతన చేరికలతో

కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేస్తాం

- జిల్లా పరిశీలకులు కె.శివాజీ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ టీకే ఉద్ఘాటన

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అనుబంధ విభాగాలను ఏర్పాటు చేసి, తద్వారా పార్టీ బలోపేతానికి ప్రణాళిక రూపొందిస్తామని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ పరిశీలకులు కె.శివాజీ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి పునరుద్ఘాటించారు. మంగళ వారం స్థానిక మున్సిపల్ కాలనీ లోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరిగిన జిల్లా కాంగ్రెస్ విస్తృత సమావేశంలో పలువురు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శివాజీ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జరిగిన జిల్లా సమావేశంలో శివాజీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.వార్డు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు వీలుగా అందరూ, అన్ని స్థాయిల్లో చేయాలని కోరారు.పీసీసీ అధ్యక్షురాలు నిజమైన ప్రతిపక్ష నాయకురాలు అని ఆయన అన్నారు.తమది రాహుల్ గాంధీ టీం అని, మోడీకి భయపడబోమని తేల్చి చెప్పారు. గత వైఎస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వేల కోట్ల దోపిడీకి పాల్పడిందని,తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చిందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సైతం మద్యం, ఇసుక రవాణాలో అక్రమాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి 19 మండలాలలో 14 కాంగ్రెస్ విభాగాలకు కమిటీలను ప్రతిపాదించి, వాటికి పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అనుమతి తీసుకుని నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు.అదే క్రమంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా కొనసాగుతుందని తెలిపారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వైకాపాపై చర్యలు తీసుకుంటామని చెపుతున్న కూటమి నాయకులు వైకాపాతో లాలూచీ పడుతున్నట్లు అనుమానం వస్తోందని ఆక్షేపించారు.బూరుగు పూడి ఆవ భూముల్లో 120 కోట్ల అవినీతి జరిగిందని ఆయన గుర్తు చేశారు. అలాగే కొండగుంటూరులో కొండలు తవ్వేస్తున్నా, పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్, మార్టిన్ రూథర్, మోతా శారద,సువర్ణ,పట్నాల శ్రీనివాస్, బెజవాడ రంగారావు, అబ్దుల్లా షరీఫ్, డాక్టర్ వడయార్, తదితరులు పాల్గొన్నారు.

ముత్యంలా మెరిసిన
మాజీ మిస్ వరల్డ్!

తాజాగా అమ్మడు లాక్మే ఫ్యాషన్ వీక్ లో మరోసారి తనలో బ్యూటీతో మతిపోగొట్టింది. అమ్మడు షోని లైవ్ లో వీక్షిస్తున్న వారంతా? అలా కళ్లర్పకుండా వీక్షించి ఉంటారు. మాజీ మిస్ వరల్డ్..మిస్ ఇండియా మానుషీ చిల్లర్ ఇన్ స్టా సంచలనాల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఫ్యాషన్ ఎంపికల్లో తానో బ్రాండ్ బ్యూటీ. ఎప్పటికప్పుడు తనదైన మార్క్ అప్పిరియన్స్ తో అలరించడం మానుషీ ప్రత్యేకత. మోడలింగ్ లో ఆరి తేరిన బ్యూటీ కావడంతో నలుగురిలో మరింత స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. తాజాగా అమ్మడు లాక్మే ఫ్యాషన్ వీక్ లో మరోసారి తనలో బ్యూటీతో మతిపోగొట్టింది. అమ్మడు షోని లైవ్ లో వీక్షిస్తున్న వారంతా? అలా కళ్లర్పకుండా వీక్షించి ఉంటారు. అంతటి బ్యూటీతో మానుషీ అలరిస్తుంది. డార్క్ గ్రీన్ అండ్ పింక్ కాబినేషన్ డిజైన్ లో అమ్మడు మెరుపులా మెరిసింది. పాల నురుగల శరీర సౌందర్యంపై అందమైన డిజైనర్ లో మరింత అందంగా హైలైట్ అయింది. చేతి మణికట్టుకు పింక్ కాంబినేషన్ ..కాలికి ధరించి హై హీల్స్ అదే రంగులో హైలైట్ చేసింది. పెదాలపై అందమైన నవ్వు షేస్ కి మరింత బ్యూటీని జోడించింది. ర్యాంప్ పై వాక్ చేస్తూ చివరి క్షణాన.. రెండు చేతులు హిప్ పై పెట్టుకుని వయ్యారంగా కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.నెటి జనులు తమదైన శైలిలో కామెంట్లు గుప్పిస్తున్నారు. బ్యూటీఫుల్ స్మైల్ అండ్ క్యూట్ ఏంజిల్ అంటూ పొగిడేస్తున్నారు. ఇక మానుషీ కెరీర్ సంగతి తె లిసిందే. డెబ్యూ 'సామ్రాట్ పృథ్వీరాజ్' ఆశించిన ఫలితా న్నివ్వలేదు.

అటుపై నటించిన 'గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ' కూడా నిరాశనమే మిగిల్చింది. టాలీవుడ్ వెంచర్ 'ఆపరేషన్ వాలెంటైన్' అదే వరుసలో నిలిచింది. ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ సక్సెస్ అవ్వలేదు. ఇటీవల రిలీజ్ అయిన 'బడే మియాన్ చోటే మియాన్' కూడా డిజాస్టర్ నే నమోదు చేసింది.

సినీ వాయిస్

బుట్టబొమ్మ థై షో గుబులు పుట్టించేలా!

ఈ సందర్భంగా అమ్మడి బ్యూటీని మరోసారి హైలైట్ చేసింది. స్కిన్ టైట్ దుస్తుల్లో అమ్మడు థై షో హైలైట్. జెబ్బల గౌను ఔట్ ఫిట్ లో తళుకులీనిన వైనం వావ్ అనిపిస్తుంది. బుట్టబొమ్మ పూజాహెగ్దే మళ్లీ సౌత్ ఇండస్ట్రీకి గ్రాండ్ గా కంబ్యాక్ అవుతోంది. గతం గతహా గా భావించి రెట్టించిన ఉత్సాహంతో రీఎంట్రీ ఇస్తుంది. ముంబై నుంచే చక్రం తిప్పి అవకాశాలు అందుకుంది. బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత మళ్లీ కంబ్యాక్ అవ్వడం అంటే అంత ఈజీ కాదు. కానీ బుట్టబొమ్మ దాన్ని సుసాధ్యం చేసింది. టాలీవుడ్..కోలీవుడ్ లో ఏకంగా టాప్ స్టార్ల సరసనే అవకాశాలు అందుకుని హైలైట్ అయింది. ఇక అమ్మడు సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఫ్యాషన్ వరల్డ్ లో పూజాహెగ్దే ఓ స్పెషలిస్ట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అమ్మడి ఎంపికలు అమెలో బ్యూటీని అంతకంతకు హైలైట్ చేస్తుంటాయి. కటౌట్ కి తగ్గట్టు కంటెంట్ ని దించుతుంది. సొగసరి ఎంపిక చేసుకునే దుస్తులే అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. హైట్..వెయిట్ కి తగ్గట్టు అలంకరణ విషయంలో ఎంతో శ్రద్ద తీసుకుం టుంది. డిజైనర్ దుస్తులైనా... సంప్రదాయ వస్త్రాలైనా బుట్ట బొమ్మ ధరించిందంటే ఆ దుస్తులకే వన్నె వచ్చేస్తుంది. తాజాగా బర్త్ డే బాష్ ని జింగిల్ రిసార్ట్స్ లో సెలబ్రేట్ చేసుకుంది. ఈ సందర్భంగా అమ్మడి బ్యూటీని మరోసారి హైలైట్ చేసింది. స్కిన్ టైట్ దుస్తుల్లో అమ్మడు థై షో హైలైట్. జెబ్బల గౌను ఔట్ ఫిట్ లో తళుకులీనిన వైనం వావ్ అనిపిస్తుంది.

సొగసరి పాల నురుగుల సౌందర్య అంతే హైలైట్ అవుతుంది. చుట్టూ ఉన్న గ్రీనరీ ఆస్వాదిస్తూ గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంది. జంగిల్ మధ్యలో

రిసార్ట్స్ స్విమ్మింగ్ పూల్ లో తనలో ప్రకృతి ప్రేమికురాలిని హైలైట్ చేసింది. అమ్మడి ముఖంలో చెరగని చిరునవ్వు అంతే అందాన్ని జోడించింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది.

లెక్క సరిచేసేందుకు రిస్క్ చేస్తున్న నాని..!

ప్రస్తుతం టాలీవుడ్ లో తన రేంజ్ కి తగిన హిట్లు కొడుతూ వరుస సక్సెస్ లతో టాలీవుడ్ కు తన కాంట్రిబ్యూషన్ ఇస్తూ సత్తా చాటుతున్నాడు న్యాచురల్ స్టార్ నాని. లాస్ట్ ఇయర్ దసరా, హాయ్ నాన్న రెండు సినిమాలతో హిట్లు కొట్టిన నాని ఈ ఇయర్ సరిపోదా శనివారం సినిమాతో మరో సూపర్ హిట్ అందుకున్నాడు. నాని వివేక్ ఆత్రేయ ఇదివరకు అంటే సుందరానికీ సినిమా చేయగా ఆ సినిమా తో మిస్సైన సక్సెస్ మజాని ఈ సినిమాతో రుచి చూశారు. ఐతే సరిపోదా శనివారం ఇలా పూర్తైందో లేదో అలా హిట్ 3 సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్లాడు నాని. హిట్ 3 ని నెక్స్ట్ సమ్మర్ కి ఎలాగైనా రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఐతే హిట్ 3 తో పాటుగా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో సినిమాను కూడా 2025 ఎండింగ్ కల్లా రిలీజ్ ప్లానింగ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. ఈమధ్యనే నాని శ్రీకాంత్ రెండో కాంబో సినిమా పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సినిమా కూడా సంథింగ్ స్పెషల్ గా దసరాని మించి ఉండేలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. ఐతే లాస్ట్ ఇయర్ రెండు సినిమాలు వదిలిన నాని ఆ రెండిటితో సక్సెస్ అందుకున్నాడు. ఈ ఇయర్ కేవలం సరిపోదా శనివారం ఒక్కటే రిలీజ్ చేశాడు. కానీ నెక్స్ట్ ఇయర్ మాత్రం రెండు సినిమాలు రిలీజ్ చేయాలని చూస్తున్నాడు.

క్రీడావాయిస్

భారత్ ఆశలు ఆవిరి చేసిన పాక్!

ఏదో అనుకుంటే.. ఇంకేదో అయ్యింది.. ఏదో ఒక అద్భుతం జరిగి మహిళల టీ20 ప్రపంచ కప్ లో భారత్ సెమీఫైనల్ కు చేరుతుందని ఆశించిన టీమి ండియా అభిమానులకు చేదువార్త తెరపైకి వచ్చింది. మహిళల టీ20 వరల్డ్ కప్ లో భారత్ కథ ముగిసింది. న్యూజిలాండ్ చేతిలో పాక్ చిత్తవ్వడంతో ఈ ఫలితం వచ్చింది! అవును.. న్యూజిలాండ్ పై పాకిస్థాన్ గెలిస్తే భారత్ కు సెమీఫైనల్ అవకాశాలు ఉంటా యని ఆశించారు. అలా ఆశించిన భారత్ కు నిరాశే మిగిలింది. గ్రూప్-ఏ ఆఖరి లీగ్ మ్యాచ్ లో కివీస్ 54 పరుగుల తేడాతో పాక్ ను చిత్తు చేసి నాకౌట్ కు చేరింది. దీంతో... భారత్, పాక్ టోర్నీ నుంచి నిష్క్రమించాయి. మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ ను పాక్ బౌలర్లు 110/6కే కట్టడి చేశారు. దీంతో... పాక్ గెలుపుపై భారత్ అభిమానుల నుంచి కాస్త ఆశలు చిగురించినట్లు కనిపించింది పరిస్థితి! అయితే... పాకిస్థాన్ చేతులెత్తేసింది. న్యూజిలాండ్ బౌలర్ల దాటికి పాకిస్థాన్ 11.4 ఓవర్లలో 56 పరుగులకే కుప్పకూలింది. వాస్తవానికి ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కివీస్ ఇన్నింగ్స్ మొదలు పెట్టిన సమయంలో భారత్ ఆశలు వదులుకుందనే చెప్పాలి. కివీస్ 6.2 ఓవర్లలో 41/0 స్థితిలో ఉంది. దీంతో... టీమిండియా అభిమానులు ఆశలు వదులు కున్నారు! అయితే అనూహ్యంగా పాక్ బౌలర్లు సమిష్టిగా రాణించి 110 పరుగులకే కివీస్ బ్యాటర్స్ ని కట్టడిచేశారు.

ఇలా కివీస్ తక్కువ స్కోరుకే పరిమితం కావడంతో పాకిస్థాన్ తో పాటు భారత అభిమానుల్లోనూ ఆశలు చిగురించాయి.

అయితే... కివీస్ బౌలర్లు ఆరంభం నుంచే విజృంభించి ఈ ఆశలపై భారీగా నీళ్లు చల్లారు కివీస్ బౌలర్ల ధాటికి 56 పరుగులకే కుప్పకూలింది. భారత్ ఆశలు ఆవిరనే సంగతి అలా ఉంచితే... 9.4 ఓవలకు 52/5 స్థితిలో ఉన్న పాక్.. మరో 4 పరుగులు తేడాతో మిగిలిన 5 వికెట్లూ కోల్పోవడం మాత్రం తీవ్ర విమర్శల పాలవుతుంది.

రోహిత్ శర్మను దక్కించుకోవాలంటే ఆర్సీబీ ఎన్ని కోట్లు పక్కనపెట్టాలంటే?: అశ్విన్

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2025 (%ఖూా%) మెగా వేలానికి ముందు ఒక్కో ఫ్రాంఛైజీ ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవడానికి ఐపీఎల్ పాలకవర్గం అనుమతించింది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కలిసి ఉంటుంది. దీంతో ఏ జట్టు ఎవరెవరిని రిటైన్ చేసుకుంటుంది? ఎవరిని వదిలేస్తుంది అనేది ఆసక్తికరంగా మారింది. స్టార్ ఆటగాడు, ముంబయి ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వచ్చే మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకుంటాడని ప్రచారం జరుగుతోంది. హార్దిక్ పాండ్యను కెప్టెన్‌గా చేసినప్పటినుంచి ఫ్రాంఛైజీకి, రోహిత్‌కు మధ్య గ్యాప్ వచ్చిందని వార్తలొస్తున్నాయి. దీంతో ముంబయి ఇండియన్స్‌తో ఉన్న 13 ఏళ్ల అనుబంధానికి గుడ్ బై చెప్పి వేరే ఫ్రాంఛైజీలో చేరాలని రోహిత్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ముంబయిని ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన హిట్‌మ్యాన్‌ను తీసుకోవడానికి చాలా ఫ్రాంఛైజీలు ఆసక్తి చూపిస్తున్నాయట. ఇందులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా ఉందట. ఈ క్రమంలోనే భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతుండగా ఓ ప్రశ్న ఎదురైంది. విరాట్ కోహ్లీని, రోహిత్‌ని ఒకే జట్టులో చూసే అవకాశముందా? అని అడిగాడు. దీనికి అశ్విన్ స్పందించాడు. రోహిత్ శర్మను దక్కించుకోవాలంటే వేలంలో ఆర్సీబీ కనీసం రూ.20 కోట్లు పక్కనపెట్టుకోవాలన్నాడు. 2011 నుంచి ముంబయి ఇండియన్స్‌కు ఆడుతున్న రోహిత్ 2013 సీజన్ మధ్యలో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. అతడి సారథ్యంలో ముంబయి (2013, 2015, 2017, 2019, 2020) విజేతగా నిలిచింది. మరోవైపు, ఫ్రాంఛైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను అక్టోబర్ 31లోపు సమర్పించాల్సి ఉంది.

న్యూజిలాండ్‌తో తొలి టెస్టుకు వర్షం ముప్పు



టీమ్‌ఇండియా అభిమానులకు బ్యాడ్ న్యూస్. బుధవారం (అక్టోబర్ 16) నుంచి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరగాల్సిన తొలి టెస్టుకు వర్షం ముప్పు పొంచి ఉంది. మ్యాచ్ జరిగే ఐదు రోజులూ బెంగళూరు లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. మంగళవారం ఉదయం నుంచి బెంగళూరులో భారీ వర్షం కురుస్తోంది. దీంతో ఉదయం 11:15 గంటలకు జరగాల్సిన భారత జట్టు ప్రాక్టీస్ సెషన్ రద్దయింది. మ్యాచ్ జరిగే మొదటి రెండు రోజులు 70-90% వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. మూడోరోజు శుక్రవారం 67 శాతం, శనివారం 25 శాతం, ఆదివారం 40 శాతం జల్లులు కురవడానికి అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇటీవల బంగ్లాదేశ్‌తో కాన్పూర్‌లో జరిగిన రెండో టెస్టుకు వరుణుడు ఆటంకం కలిగించిన సంగతి తెలిసిందే. అక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మూడో రోజు వర్షం కురవకున్నా మైదానం తడిగా ఉండటంతో ఆట సాధ్యం కాలేదు. కానీ, చిన్నస్వామి స్టేడియంలో వర్షం పడి ఆగిన తర్వాత మైదానాన్ని సిద్ధం చేసేందుకు అత్యాధునిక పద్ధతులున్నాయి. ఇక్కడ అత్యాధునికమైన 'సబ్‌ఎయిర్' సిస్టమ్ అందుబాటులో ఉంది. ఏది ఏమైనా.. బుధ, గురువారాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉండటంతో మొదటి రెండ్రోజుల ఆట వర్షార్పణం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ సిరీస్‌లో కివీస్‌ను వైట్‌వాష్ చేసి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలని టీమ్‌ఇండియా పట్టుదలతో ఉంది. అయితే, బెంగళూరు టెస్టుకు వరుణుడు ఆటంకం కలిగిస్తే అది భారత జట్టుకు ఇబ్బందిగా మారుతుంది. కనీసం మూడు రోజులపాటు ఆటసాగితే మ్యాచ్‌లో ఫలితం తేలడానికి అవకాశముంటుంది. వరుణుడు ఏం చేస్తాడో చూడాలి మరి.

విశ్వంవాయిస్ తెలుగుదినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- కెరీర్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin 533346. Ph 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin 533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com